-వార్త మెయిన్‌లో

సిపిఐ అభ్యర్థిని గెలిపించండి అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తాం

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య

విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

శనివారం 4, మే 2024 | 8 పేజీలు

ఉద్యోగులకు జగన్ వంచన

ప్రభుత్వాన్ని సాగనంపే రోజులు దగ్గరపడ్డాయి:వైఎస్ షర్మిల

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : జగన్ ప్రభుత్వం ఉద్యోగుల గొంతులను నొక్కెస్తూ వారి హక్కులను కాలరాస్తోందని పిసిసి అధ్యక్షురాలు వై.ఎస్. షర్మిల మండిపడ్డారు. వారికి ఇచ్చిన హామీలలో ఏ ఒక్కటి అమలు చేయలేదని ఆరోపించారు. జిల్లా కాంగ్రెస్ కమిటి కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వై.ఎస్. షర్మిల మాట్లాడుతూ ఉద్యోగుల విషయంలో మేము అడిగే నవ సందేహాలకు జగన్ ప్రభుత్వం సమాధానం చెప్పాలని నిలదీశారు. రాష్ట్రంలో వివిధ ప్రభుత్వ శాఖలలో ఉన్న ఆరు లక్షల మంది ప్రభుత్వ ఉద్యోగుల ప్రయోజనాలను గాలిలోకి నెట్టేసిందన్నారు. వివిధ రూపాలలో ఉద్యోగులకు రావాల్సిన 22 వేల కోట్ల బకాయిలను మింగేసిందన్నారు. సిపిఎస్ వద్దు ఓపిఎస్ కావాలని అడుగుతున్నా ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తుందన్నారు. వారికి రావాల్సిన టి.ఏ., డి.ఏలు కూడా విడుదల చేయలేదని పేర్కొన్నారు. 150 కోట్ల మెడికల్ రీయంబర్స్మెంట్ బిల్లులు, సరెండర్ లీవులకు సంబంధించి 2వేల కోట్ల రూపాయల బకాయిలు పెండింగ్లో ఉన్నాయన్నారు. 11వ పిఆర్సిలో ప్రకటిం చిన ఐ.ఆర్లో కూడా కోత విధించారని, 12వ పిఆర్సి అమలు చేయక కాల యాపన చేస్తున్నా రని ఆరోపిం చారు. ఉద్యోగుల కనీస హక్కుగా ఉన్న హెచ్ఎస్ఏ లో కూడా కోత విధించారని ఆరోపించారు. ఒక విధంగా అన్ని రకాలుగా ప్రభుత్వ ఉద్యోగులను ప్రభుత్వం మోసం చేసిందన్నారు. వైఎస్ పాలనలో ఉద్యోగులకు ఎంతో గౌరవం ఉండేదన్నారు. ఉద్యోగులను మోటివేట్ చేస్తూ వారిని కలుపుకొని పోతూ పనిచేయిం చుకుంటూ వారికి అండగా వైఎస్ ప్రభుత్వం ఉండేదన్నారు. వై.ఎస్. ప్రభుత్వం మాదిరిగా ఉద్యోగులకు కాంగ్రెస్ పార్టీ కూడా అండగా ఉంటుందన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఒపిఎస్‌ను అమలు చేస్తామన్నారు. మ్యానిఫెస్టోలో చెప్పిన విధంగా ఎస్సీ, ఓబిసి, ఎస్టీలకు 50 శాతం రిజర్వేసన్లు, చట్టసభల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామన్నారు. దేశంలో ఖాళీగా ఉన్న 30 లక్షల ఉద్యోగాలను, రాష్ట్రంలో రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని ఆమె చెప్పారు. పింఛన్ల పంపిణీపై పాత్రికేయులు అడిగిన ప్రశ్నలపై స్పందిస్తూ ప్రతినెల ఇంతమంది అవ్వాతాతలను చంపాలనే టార్గెట్‌గా పెట్టుకొని ఐఏఎస్‌లు పనిచేస్తున్నారన్నారు. వైసిపి ఒత్తిడికి ఏఐఎస్‌లు తలొగ్గి ఆ పార్టీకి మేలు చేస్తున్నారని ఆరోపించారు.

బిజెపి చేతిలో ప్రాంతీయపార్టీలు

కట్టుబానిసలు

సీపీఐ అభ్యర్థి గాలి చంద్ర

విశాలాంధ్ర-వేంపల్లె: బిజెపి చేతితో ప్రాంతీయపార్టీలు కట్టుబానిసలుగా మారాయని కమలాపుం అసెంబ్లీ సీపీఐ అభ్యర్థి గాలి చంద్ర ధ్వజమెత్తారు. ఎన్నికల నేపథ్యంలో ఆయన పీసీసీ మీడియా చైర్మన్ తులసిరెడ్డితో కలిసి శుక్రవారం పెండ్లిమర్రి మండలంలోని పలు గ్రామాలల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్బంగా చంద్ర ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వ పాలనలో నిత్యావసరాల ధరలతో పాటు పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ ధరలు విపరీతంగా పెరిగాయన్నారు. సామాన్యులు, మధ్య తరగతి ప్రజలు కొనుగోలు చేయలని స్థితికి చేరాయన్నారు. ఎన్నికల స్టంట్ పేరిగ గ్యాస్ సిలెండురు ధరలను బిజెపి మనుగడ కోసం తాత్కాలికంగా తగ్గించినా తిరిగి అధికారం చేపడితే మళ్లీ -4లో

కామ్రేడ్ అఖిల్‌కుమార్ అంజాన్‌కి ఘన నివాళులు

విశాలాంధ్ర-కడప రూరల్ : ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం భారత కమ్యూనిస్టు పార్టీ కడప జిల్లా సమితి ఆధ్వర్యంలో కామ్రేడ్ అఖిల్ కుమార్ అంజన్‌కి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు సిపిఐ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ గాలి చంద్ర మాట్లాడుతూ కామ్రేడ్ అఖిల్ కుమార్ అంజన్ ఏఐఎస్ఎఫ్ సంఘానికి జాతియ స్థాయిలో నాయకత్వం వహించి భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ కార్యదర్శిగా అలాగే ఏఐకేఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. 2018-19లో జరిగిన రైతాంగ పోరాటానికి నాయకత్వం వహించి 500 సంఘాలను ఏకతాటి పైన నడిపించడం జరిగిందన్నారు. అలాగే డాక్టర్ స్వామినాథన్ కమిషన్ కమిటీ సభ్యులుగా రైతులకు పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని రైతుల అప్పులను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో ఆయన అనారోగ్యం పాలై మరణించడం జరిగింది అన్నారు. కావున రైతుల సమస్యల కొరకు నిరంతరం పోరాటం నిర్వహించడం ద్వారానే కామ్రేడ్ అఖిల్ కుమార్ అంజన్నకి నివాళి అర్పించినట్లు అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎంవి సుబ్బారెడ్డి, ఏఐటీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రటరీ కేసీబాదుల్లా, రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తక్కోలి మనోహర్ రెడ్డి, కమిటీ సభ్యులు టి రామ్మోహన్ రెడ్డి, బాల ఓబయ్య, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వలరాజు, చంద్ర, శివ, ప్రజానాట్యమండలి కళాకారులు పాల్గొన్నారు.

ఈవీఎంల మొదటి సప్లమెంటరీ

ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి

జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: ఈవీఎంల మొదటి సప్లమెంటరీ ర్యాండమైజేషన్ ప్రక్రియ పగడ్బందీగా పూర్తి చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్ పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో సాధారణ ఎన్నికలు - 2024లో భాగంగా ఈవీఎంల మొదటి సప్లమెంటరీ ర్యాండమైజేషన్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్, ఎన్నికల అబ్జర్వర్ ఓంప్రకాష్ బంకర్, పోలీస్ అబ్జర్వర్ నజీర్ అహ్మద్ లతో కలిసి రాండమైజేషన్ ప్రక్రియను చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్ మాట్లాడు తూ....ఈవీఎంల మొదటి సప్లమెంటరీ ర్యాండమైజేషన్ ప్రక్రియను పకడ్బందీగా పూర్తిచేయడం జరిగిందన్నారు. అన్నమయ్య జిల్లాలో 15 కంటే ఎక్కువ మంది పార్లమెంటు అభ్యర్థులు బరిలో ఉన్నందున జిల్లాకు అదనంగా వచ్చిన ఈ వీఎంలకు సంబంధించి ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు మొదటి సప్లిమెంటరీ రాండనైజేషన్ ప్రక్రియను నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఆన్ లైన్ ద్వారా అత్యంత పారదర్శకతతో ఈవీఎంల మొదటి సప్లమెంటరీ ర్యాండమై జేషన్ ను చేపట్టామన్నారు. ఈవీఎంల మొదటి సప్లమెంటరీ ర్యాండమైజేషన్ ప్రక్రియపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు సంతృప్తి వ్యక్తం చేశారు. దీంతో జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్ ఈవీఎంల మొదటి సప్లమెంటరీ ర్యాండమైజేషన్ ప్రక్రియ సజావుగా పూర్తి కావడం జరిగిందని తెలిపారు. ఈవీఎం -4లో

నిరుద్యోగ యువతకు వైసిపి ఘరానా మోసం

విశాలాంధ్ర- పులివెందుల: వైసీపీ ప్రభు త్వం నిరుద్యోగ యువతకు ఘరానా మో సం చేసిందని పులివెందుల అసెంబ్లీ ఎన్డీఏ కూటమి అభ్యర్థి బీటెక్ రవి సతీమణి మారెడ్డి లతారెడ్డి, కుమారుడు మారెడ్డి రామ్‌రెడ్డి, సోదరుడు మారెడ్డి జోగిరెడ్డిలు ధ్వజమెత్తారు. ఎన్నికల నేపథ్యంలో శుక్రవారం వారు పులివెందుల నియోజకవర్గం పరిధిలోని వేముల ,పులివెందుల మండలాల్లోని సిద్దంరెడ్డి పల్లె,ఎద్దులయేని, బొగ్గుడుపల్లె, బసిరెడ్డి పల్లె గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వ హించారు. రాబోయే ఎన్నికల్లో టీడీపీ కూటమి అభ్యర్థులు పులివెందుల ఎమ్మెల్యేగా బీటెక్ రవి అలాగే కడప ఎంపీగా భుపేష్ రెడ్డిలను గెలిపించాలని ఓటర్ల ను అభ్యర్థించారు. కార్యక్రమంలో పులివెందుల, వేముల, మండల టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

50 కుటుంబాలు టిడిపిలో చేరిక

విశాలాంధ్ర - బద్వేలు : బద్వేలు మున్సిపాలిటీ పరిధిలో శివానగర్‌లో శుక్రవారం మాజీ కౌన్సిలర్ ఉంటా నరసింహులు గాలిబోయినవెంకటరమణ శుభ రామయ్య పుత్త వేణు ఆధ్వర్యంలో 50 కుటుంబాల వారు వైకాపా వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు పార్టీలో చేరిన వారిని మాజీ ఎమ్మెల్యే విజయమ్మ యువనేత రితేష్ రెడ్డి ఎన్డీఏ కుటమీ అభ్యర్థి బొజ్జా రోషన్న తెలుగుదేశం పార్టీ కండవల వేసి సాధారంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా యువనేత రితేష్ రెడ్డి మాట్లాడుతూ 10 సంవత్సరాల కాలంలో వైసిపి ప్రభుత్వం ప్రజలకు ఎలాంటి మేలు చేయలేదని కల్ల బొల్లి మాటలు చెప్పి అన్ని వర్గాల ప్రజలను మోసం చేసింది అన్నారు. నిరుద్యోగులను అయితే జనవరిలో జాబ్ క్యాలెండర్ ప్రకటించి ఉద్యోగాలు ఇస్తామని ఒక ఉద్యోగం ఇవ్వలేదన్నారు. మెగా డీఎస్సీ అని ఒక టీచర్ ఉద్యోగం భర్తీ చేయలేదన్నారు. బద్వేల్ అసెంబ్లీ స్థానంలో కూటమి అభ్యర్థి బొజ్జ రోషన్న కమలం పువ్వు గుర్తుపైన పార్లమెంట్ అభ్యర్థి భూపేసి రెడ్డి సైకిల్ గుర్తు పైన ఓట్లు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారుఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు వెంగల్ రెడ్డి రంగయ్య బత్తల రమణయ్య చెవుల కిష్టయ్య మహబూబ్ బాషా కాట్రాజు భారతీయ జనతా పార్టీ శ్రీనివాస్ రెడ్డి సతీష్ రెడ్డి జనసేన నాయకులు మునిసిపాలిటీ కార్యదర్శి చిన్ని సుబ్బారావు నందా రమేష్ శ్రీనివాసులు సాయి తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు బిజెపి, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసీపీ కౌన్సిలర్ టీడీపీ చేరిక

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు నడింపల్లె వీధికి చెందిన వైఎస్సార్ కాంగ్రేస్ పార్టీ కౌన్సిలర్ చింతకుంట సరితారెడ్డి, జయరామిరెడ్డిలు టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజుల రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వరదరాజుల రెడ్డి మాట్లాడుతూ వైసీపీలో నియంతృ త్వ పోకడ కారణంగా ఆ పార్టీకి చెందిన కౌన్సిలర్లు, నాయకులు టీడీపీ వైపు మొగ్గు చూపుతున్నారని అన్నారు. నడింపల్లెకి చెందిన వైసీపీ కౌన్సిలర్ చింతకుంట సరితారెడ్డి, ఆమె భర్త మాజీ కౌన్సిలర్ జయలింగారెడ్డి తెలుగుదేశం పార్టీలో చేరడం ఎంతో ఆనంద దాయకం అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మెన్‌లు ఆసం రఘురామిరెడ్డి, వీఎస్ ముక్తియార్, కౌన్సిల ర్లు వంగనూరు మురళీధర్ రెడ్డి, ఈవి సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

బావితరాల కోసం కాంగ్రెస్‌ను గెలిపిద్దాం: సింగం

విశాలాంధ్ర-పులివెందుల: భావితరాల వారి ఉజ్వల భవిష్యత్ కోసం కాంగ్రెస్‌ను గెలిపిద్దామని ఆ పార్టీ సీనియర్ నేత, రాష్ట్ర కార్యదర్శి సింగం రామకృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. ఎన్నికల నేపథ్యంలో ఆయన శుక్రవారం పులివెందుల నియోజకవర్గ పరిధిలోని పలు ప్రాంతాల లో ఎన్నికల ప్రచారం చేశారు. వేంపల్లె మండలం టి వెలమవారిపల్లెకు చెందిన రామకృష్ణారెడ్డికి రాజకీయంగా మంచి అనుభవశాలిగా పేరుంది. 2014లో పులివెం దుల అసెంబ్లీ నుంచి ఆయన సమైక్యాంధ్రపార్టీ తరుపున ఎమ్మెల్యేగా పోటీచేశారు. ప్రజా బాహుల్యంతో రామ కృష్ణారెడ్డికి బలమైన అనుచరగణం ఉంది. బంధుత్వాలు కూడా ఎక్కువే అని చెప్పవచ్చు. అటువంటి మేధాసంపత్తి కలిగిన రామకృష్ణారెడ్డి కాంగ్రెస్ అభ్యర్థుల విజయం కోసం శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ అసమర్థ విధానాల వల్ల నిరుద్యోగ సమస్య తారాస్థాయికి చేరిందన్నారు. పట్టుమని పది మందికి కూడా ఉద్యోగం కల్పించలేని వైసీపీ ప్రభుత్వం పట్ల నిరుద్యోగులతో పాటు అన్ని వర్గాల ప్రజలు వ్యతిరేకత వ్యక్తంచేస్తున్నారన్నారు. భవిష్యత్‌లో ఇలాంటి దుర్భర పరిస్థితులు, దుస్థితులు రాకూడదనే కాంగ్రెస్‌పార్టీ భావి స్తోందన్నా రు. కాంగ్రెస్‌పార్టీ అధికారంలో ఉంటే అన్ని రకాల సమస్యలకు పరిష్కారం లభిస్తుందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ బలపడిందన్నారు. ఈ క్రమంలో కడప పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి వైఎస్ షర్మి లారెడ్డి, పులివెందుల అసెంబ్లీ అభ్యర్థి ధ్రువకుమార్‌రెడ్డిల విజయం కోసం కృషి చేసున్నానన్నారు. అలాగే కాంగ్రెస్‌పార్టీ ప్రవేశపెట్టిన మేనిపెస్టోకు ఇతరపార్టీల మేనిపెస్టో సరితూగదన్నారు. కావున కడప జిల్లాలలో అత్యధిక సీట్లు కాంగ్రెస్ సాధిస్తుంని ఆయన ధీమా వ్యక్తంచేశారు.

ఈవీఎమ్‌లపై అవగాహన

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణం 20వ వార్డు పరిధిలోని శుక్రవారం ఎన్నికలకు ఉపయోగించే ఈవీఎమ్‌లపై వైసీపీ నాయకులు అవగాహన కల్పించారు. ఈ నెల 13వ తేదీన జరిపే ఎన్నికలల్లో ఓటు ఎలా వేయాలన్న విషయమై సచివాలయ కన్వీనరు ప్రదీప్‌రెడ్డి, వైసీపీ నాయకులు నర్సారెడ్డి, శ్రీకాంత్, రమణ, శశి, బాబులు అవగాహన కల్పించారు. అలాగే ఓటు ప్రాధాన్యతను వారు వివరించారు

టీడీపీలో చేరిన చేనేత నాయకుడు

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండల పరిధిలోని నర్సన్నపల్లె గ్రామానికి చెందిన చేనేత నాయకుడు బండి సుబ్బయ్య, దబుగుడ్ల సుబ్బయ్యయాదవ్ వైయస్సార్ కాంగ్రేస్ పార్టీ నుండి తెలుగుదేశం పార్టీలో పుట్టా సుధాకర్ యాదవ్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సంధర్భంగా ఆయన పార్టీ కండువా వేసి సాదారంగా పార్టీలోకి ఆహ్వానించారు. పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి చెందాలంటే, నియోజకవర్గంలో అభివృద్ధి చెందాలన్న తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి గెలిపించాలన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలన్న చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం ఖాయమని అన్నారు. నర్సన్నపల్లెకు చెందిన చేనేత నాయకులు పార్టీలో చేరడం అభినందనీయం అని వారికి అండగా ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల ఇంచార్జ్ పుట్టా ఆనంద్‌యాదవ్, టీడీపీ నాయకులు ముడమాల పోలిరెడ్డి, సారే రామానాయుడు, గంగయ్య, చలపతి తదితరులు పాల్గొన్నారు.

Format C-1

Declaration about criminal cases

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation &Ors. Vs. Union of India &Anr.)

Name and address of candidate: **AHMED BASHA SHAIK BEPARI, S/o Late Abdul Khader Shaik Bepari, R/o C-17-284 (NEW) 19/420 (OLD), S.F.S.Street, Kadapa YSR Kadapa District - 516001.**

Name of political party: **INDEPENDENT**

Name of Election: **GENERAL ELECTION TO THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY**

Name of Constituency: **126 - KADAPA ASSEMBLY CONSTITUENCY**

I AHMED BASHA SHAIK BEPARI a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending criminal cases

Sl.No.	Name of Court	Case No. and Date	Status of Cases(s)	Section(s) of Acts Concerned and brief description of offence(s)
1.	1st Additional Judicial Magistrate of 1st class, Kadapa,YSR District AP	Crime No.116 of 2024 dated 20.04.2024	Investigation Pending	Sec.171 (H) Illegal payments in connection with an election, Sec.188 Disobedience to order duly promulgated by a public servant.
2.	1st Additional Judicial Magistrate of 1st class, Kadapa, YSRDistrict AP	Crime No.102 of 2024 dated 08.04.2024	Investigation Pending	Sec.188 Disobedience to order duly promulgated by a public servant. Sec.171 (E) Punishment for bribery.
3.	1st Additional Judicial Magistrate of 1st class, Kadapa,YSR District AP	Crime No.45 of 2023 dated 12.02.2024	Investigation Pending	Sec.506 Punishment for criminal intimidation
4.	2nd Additional Judicial Magistrate of 1st class, Kadapa,YSR District AP	Crime No.402 of 2022 dated 14.11.2022	Investigation Pending	Sec.323 Punishment for voluntarily causing hurt.Sec.324 voluntarily causing hurt by dangerous weapons or means.Sec.506 Punishment for criminal intimidation.Sec.34 Acts done by several persons in

(B) Details about cases of conviction for criminal offences : NO

S.No.	Name of the Court and dates of orders	Description of offence & punishment imposed	Maximum punishment imposed
	NIL	NIL	NIL

House of people 126 Kadapa Assembly constituency

Sd/- AHMED BASHA SHAIK BEPARI

126 - KADAPA ASSEMBLY CONSTITUENCY

అసెంబ్లీ సమావేశాలలో పెండింగ్ సమస్యలపై మాట్లాడి పరిష్కరించావా

ఎమ్మెల్యేకి కూటమి సూటి ప్రశ్న

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : నియోజకవర్గంలోని పెండింగ్ సమస్యలపై అసెంబ్లీలో ఏరోజైనా మాట్లాడి పరిష్కరించావా అని ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులును కూటమి నాయకులు తాతంశెట్టి నాగేంద్ర, నార్జాల హేమరాజ్, గడ్డం చంగల్ రాజు సూటిగా ప్రశ్నించారు. శుక్రవారం ఉదయం మైసూరువారి పల్లి గ్రామపంచాయతీ పరిధిలోని జనసేనపార్టీ ప్రధాన కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎ అబివృద్ధి చేశావని ఓట్లు అడుగుతున్నావు, జటిలమైన సమస్యలు పరిష్కరించకుండా ఎమ్మెల్యే కు ఓట్లు అడిగే హక్కే లేదన్నారు.15 సంవత్సరాలుగా ఎమ్మెల్యే గా పని చేశావు, సొంత గ్రామానికి సరైన రోడ్డు సౌకర్యం, బ్రిడ్జి సౌకర్యం,వీధి లైట్లు కూడా లేవన్నారు.కోడూరు చిట్వేల్ ప్రధాన రహదారి అత్యంత ప్రమాదకరమైన రోడ్డు, ఈ రోడ్డులో ప్రమాదాలు జరిగి అనేక మంది ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రోడ్డు విస్తరించాలని అనేక మార్లు అధికారుల దృష్టికి తీసుకుపోయినా స్పందన రాకపోవడంతో జనసేనపార్టీ అద్వర్యంలో కోడూరు నుండి చిట్వేల్ వరకు పెద్ద ఎత్తున పాదయాత్ర చేపట్టామన్నారు.అబివృద్ధి పనులకు బడ్జెట్ లో 75 వేల కోట్ల రూపాయలు పెడితే ఒక రోడ్డు అయినా పూర్తి చేశావా నిలదీశారు.ప్రపంచంలో పండ్ల తోటలకు ప్రసిద్ధి కెక్కిన రైల్వేకోడూరు మండలంలో ఉద్యానవన పంటలు రైతుల కొరకు ఒక్క కోల్డ్ స్టోరేజ్ నిర్మించారా చెప్పాలని డిమాండ్ చేశారు.కనీసం రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కూడ కల్పించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.జగన్ రెడ్డి పక్కన నిలబడి అదికారంలోకి వచ్చిన వెంటనే మూతపడిన అప్పా జ్యూస్ ఫ్యాక్టరీని ప్రారంబిస్తామన్నావు,అ హామీ ఎమైందని నిలదీశారు. జ్యూస్ ఫ్యాక్టరీ ద్వారా కార్మికులకు ప్రత్యక్షంగా 5 వేలమందికి, పరోక్షంగా 25 వేలమంది కార్మికులకు జీవనోపాధి ఉండేదన్నారు.పట్టించుకోకుండా కార్మికుల కడుపు కొట్టారన్నా రన్నారు. 16 సంవత్సరాలుగా ఎమ్మెల్యే గా పని చేశావు,అ సమయంలో చేయలేని అబివృద్ధి మంత్రి అయితే ఎమీ చేస్తావని నిలదీశారు. 3000 మంది కౌలు రైతులు ఆత్మహత్యకు పాల్పడితే పవన్ కళ్యాణ్ మానవతా దృక్పథంతో 30 కోట్ల రూపాయలు ఇచ్చి ఆదుకున్నామన్నారు. మంగంపేట ఎపిఎండిసి లో ఉద్యోగాలన్ని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తనయుడు రాజంపేట పార్లమెంట్ సభ్యులు మిధున్ రెడ్డి పుంగనూరు ఏరియా వారికి ఇచ్చారన్నారు. బ్రిటిషు కాలంనాటి నుండి అన్ని సౌకర్యాలు కలిగి ఉన్న రాజంపేట ను జిల్లా కేంద్రం చేయకుండా రాయచోటిని జిల్లా కేంద్రం చేస్తుంటే నాడు ఎమీ చేస్తున్నావని ఎమ్మెల్యే పై ఆగ్రహం వ్యక్తం చేశారు. హెమ్ రాజ్ మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉన్నాము, అబివృద్ధి పనులు చేయలేక పోయాను అని ఎమ్మెల్యే పేర్కొన్నాడన్నారు. అధికారంలోకి వచ్చిన తరువాత ఏమీ అబివృద్ధి పనులు చేశావని నిలదీశారు. వెంకయ్య స్వామి గుడి సమీపంలో ఉన్న డంపింగ్ యార్డ్ కు నిప్పు అంటించడం వలన వచ్చే పొగ వలన సమీపంలోని ఉంగరాలనగర్, ఆంజనేయగుడివీధి తదతర ప్రాంత వాసులు శ్వాసకోశ వ్యాధులతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారన్నారు. వెంటనే ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గడ్డం చంగల్ రాజు మాట్లాడుతూ వైసిపి ఆరాచక పాలనతో జర్నలిస్టులను అన్ని విధాలా మోసం చేశారని విమర్శించారు. మే 13 న జరిగే ఎన్నికలలో కొరముట్ల శ్రీనివాసులుకు ఘోర ఓటమి తప్పదన్నారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు కొమ్మా శివ, బిజెపి దాసరాజు జయప్రకాష్ నారాయణ వర్మ, పులపత్తూరు రామసుబ్బారెడ్డి, గడికోట సోమశేఖర్ నాయుడు, సుబ్బారావు, జనసేనపార్టీ నాయకులు పగడాల వెంకటేష్, చంద్రశేఖర్, జోగినేని మణి, వరికూటి నాగరాజ, కొక్కంటి మహెష్, తదితరులు పాల్గొని వైసిపి అవినీతి అక్రమాలపై విమర్శనాస్త్రాలు సంధించారు.

ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల

విద్యార్థుల ప్రతిభ- స్మార్ట్ బైక్ తయారు

విశాలాంధ్ర-మదనపల్లి: సమీపంలోని పుంగనూరు రోడ్డు నందుగల ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల బీటెక్ ఫైనల్ ఇయర్ చదువుతున్న బి. లేపాక్షి, పి. నాగేశ్వర్ రెడ్డి, ఎం. సాయి కుమార్ రెడ్డి, ఎం. శ్రీకాంత్, మరియు కె. రాఘవేంద్ర కలసి స్మార్ట్ బైక్‌ను తయారు చేశారు. ఈ ప్రాజెక్టు గైడుగా జె. ప్రవీణ సహాయ సహకారాల అందించారు. డాక్టర్ ఎల్. వేణుగోపాల్ రెడ్డి హెడ్ ఆఫ్, ఈఈఈ మాట్లాడుతూ ఈ చారిత్రాత్మక ఆవిష్కరణలో గేరింగ్ సిస్టం, బ్లూటూత్ డిజిటల్ డిస్ప్లే, జిపిఎస్ ట్రాకర్ మరియు సోలార్ సిస్టంను ఉపయోగించారు. విద్యార్థుల నైపుణ్యంతో తయారు చేయబడిన ఈ స్మార్ట్ బైక్ ఒకసారి చార్జ్ చేస్తే 60 కిలోమీటర్ల నుంచి 80 కిలోమీటర్ల వరకు మైలేజీ వస్తుందని దీన్ని చార్జింగ్ కి నాలుగు గంటల సమయం పడుతుందన్నారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్. ఎస్. రామలింగారెడ్డి విద్యార్థులను అభినందిస్తూ ఈ స్మార్ట్ బైక్ సామాన్య ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని. టెక్నాలజీని ఉపయోగించుకొని భవిష్యత్తులో మరెన్నో కొత్త కొత్త ఆవిష్కరణలు తయారుచేసి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కళాశాలకు, అధ్యాప కులకు మరియు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురా వాలని వివరించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. కె. సతీష్ బాబు మాట్లాడుతూ భవిష్యత్తులో మరెన్నో కొత్త కొత్త ప్రాజెక్టులు తయారుచేసి సమాజానికి తమ వంతు కృషి చేయాలని విద్యార్థులను అభినందించారు. ఈ అద్భుతమైన స్మార్ట్‌బైక్‌ను తయారుచేసిన విద్యార్థులను వివిధ విభాగాధి పతులు మరియు అధ్యాపక బృందం మరియు విద్యార్థి గణం అభినందించారు.

కడపలో జరిగిన అభివృద్ధి

చంద్రబాబుకు కనపడలేదా

మేయర్ సురేష్ బాబు, ఎంఎల్సీ రామచంద్రరెడ్డి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప లో జరిగిన అభివృద్ధి ని చూడలేదా చంద్రబాబు కళ్ళకు కనబడలేదా అని కడప నగర మేయర్ వైఎస్సార్ జిల్లా వైఎస్సార్సీపీ అధ్యక్షులు కడప రాజంపేట పార్లమెంట్ ల రీజినల్ కో ఆర్డినేటర్ సురేష్ బాబు, ఎంఎల్సి రామచంద్ర రెడ్డి లు అన్నారు. శుక్రవారం వైఎస్ఆర్ జిల్లా పార్టీ కార్యాలయంలో వారు మీడియాతో మాట్లాడుతు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యల అస్యాస్పదంగా ఉందన్నారు.చంద్రబాబు బహిరంగ సభ పెట్టిన ప్రాంతం గతంలో ఎలా ఉండేది ఇప్పుడు ఎలా ఉంది అనేది చంద్రబాబు చూశాడా లేదా అని ప్రశ్నించ్చాడు. అభివృద్ధిని చూసి చంద్రబాబు ఓర్వలేక అనవసర ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజా క్షేత్రంలో జగన్ పాదయాత్ర చేసి నవరత్నాల పథకాల ద్వారా అధికారంలోకి వచ్చాం న్నారు.ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చిన ఏకైక ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అన్నారు.కరోనా లాంటి కష్ట కాలంలో ప్రతి ఒక్కరికీ అండగా మద్దతుగా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి నిలిచారన్నారు.గత చంద్రబాబు హయాంలో మేయర్‌గా తాను ఉన్నా ఒక్కరికీ కూడా న్యాయం చేయలేక పోయారన్నారు. గతంలో ఎవరు అమలు చేయని సంక్షేమ పథకాలను ప్రజలకు అందించా మన్నారు వివేకా హత్య కేసు విచారణ హైకోర్టు లో ఉంద న్నారు.సరైన పద్ధతిలో వివేకా హత్య కేసు విచారణ సాగాల న్నారు.సొంత చెలల్లను చంద్రబాబు తన రాజకీయ ప్రయో జనాల కోసం వాడుకుని ఆరోపణలు చేయిస్తున్నా రన్నారు. 30 ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్నా ఏ ఒక్క అవినీతికి పాల్పడలే దన్నారు. ఒకవేళ అవినీతి చేసి ఉంటే ప్రజలు ఎప్పుడో తిరస్కరించే వారన్నారు.ఓటమి ఎరుగని నాయకుడి నన్నారు. తాను కానీ నా కుటుంబ సభ్యులు కాని అవినీతి చేశామని నిరూపించాలన్నారు. టిడిపి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసుల రెడ్డి బగ్గవంక వాల్ నిర్మాణాల్లో 1.50 కోట్ల రూపాయల అవినీతికి పాల్పడ్డాడరాన్నారు. చంద్రబాబు నాయుడు హయాంలో 2014 నుంచి 2019 వరకు కడప నియోజకవర్గానికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున కడప నగర అభివృద్ధికి నిధులు మంజూరు చేయలేదన్నారు.

FormatC-1

(for candidate to publish in Newspapers ,TV) Declaration about criminal cases
(As per the judgment dated 25thSeptember, 2018, of Hon'ble Supreme Court in WP(Civil)No.536 of 2011(Public Interest Foundation &Or's. Vs. Union of India &Anr.)

Name and address of candidate: **P. RAVINDRANATH REDDY S/O RAMANJULA REDDY (Late), 1AGED ABOUT 66 YEARS, R/o 14/141, MAIN ROAD, KAMALAPURAM, YSR KADAPA District. 516289**

Name of political party : **YUVAJANA SRAMIKA RYTHU CONGRESS PARTY**

Name of Election :KAMALAPURAM ASSEMBLY CONSTITUENCY GENERAL ELECTIONS 2024

I **P. RAVINDRANATH REDDY**, a candidate for the above-mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending criminal cases

Sl. No.	Name of Court	Case No. and dated	Status	Section(s)of Acts concerned and brief description of offence(s)
1	General Railway Police, Kadapa AP	FIR.No. 8/2022	Charge sheet is not filed	U/sec.146,147&174 (a)of Railway Act, abstuction of railway and attempt tocause damages to railway propertoes
2	XILACMM kukatpalli	C.C.No.3768/2012 (Cr.No.251/2012 Madapur PS)	Charge sheet filed	U/sec420,471of IPC Cheating and misre-presentation
3	Hom'ble JFCM, Mydukur, YSR Dt	C.r.No.418 of 2016	Charge sheet yet to be filed	U/Sec.341,188 r/w U/sec 34 of IPC

B)Details about cases of conviction for criminal offences

Sl. no	Name of the Court& date(s) of order(s)	Description of offence & punishment imposed	MaximumPunishment Imposed
	NIL	NIL	NIL

House of people 130 Kamalapuram Assembly Constituency

టిడిపి నుండి వైసీపీలో చేరిక

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండల పరిధిలోని పలుగురోళ్ల పల్లె, ఎర్రంపల్లి పంచాయతీలో, మల్లెపల్లె పంచాయతీ చెంచయ్యగారిపల్లె, తోట్లపల్లి, బ్రహ్మంగారి మఠం నుండి లెక్కల ఈశ్వర్ రెడ్డి, సోమిరెడ్డిపల్లె గ్రామాల నుండి టీడీపీలో నుండి వైసీపీలో చేరారు. వారికి ఎమ్మెల్యే రఘురామిరెడ్డి పార్టీ కండువా వేసి సాదారంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు కుల,మతాలకు, పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి కుటుంబానినికి సంక్షేమ పథకాలు చేసే ప్రజ లు వైకాపా వైపు చూస్తున్నారని అన్నారు. కూటమి పేరుతో చంద్రబాబు మూడు పార్టీలను కలుపుకొని వైకాపాపై బురదజల్లుతు సంక్షేమ పథకాలు పేరుతో ముందుకు వస్తున్నారని వారిని ప్రజలు నమ్మరని అన్నారు. మీ కుటుంబానికి మేలు జరిగి ఉంటే వైకాపాకు ఓటు వేయాలని అడిగిన ఏకైక పార్టీ వైఎస్ఆర్ పార్టీ అని అందుకనే టీడీపీ నాయకులు వైకాపాలోకి వస్తున్నారన్నారు. ఈ కార్యక్రమం ఉద్దేశించి రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి చైర్మెన్ ఇరగంరెడ్డి తిరుపాల్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి 2019లో ఎన్నికల ముందు పాదయాత్రలో భాగంగా ప్రతి నియోజకవర్గం తిరిగి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకొని ప్రతి కుటుంబానికి సంక్షేమంతో పాటు ప్రభుత్వ పాఠశాలలు, గ్రామాలలో అధికారుల ద్వారా పాలన, వైఎస్సార్ క్లీనిక్ సెంటర్లు 15 రోజులకు ఒకసారి వైద్య అధికారులు గ్రామాలలో మెడికల్ క్యాంపులు, రైతుభరోసా కేంద్రాలు రైతులకు అందుబాటులో ఎరువులు, విత్తనాలతో ఇంటి వద్దనే అధికారుల ద్వారా కులం సర్టిఫికెట్లు, రెవెన్యూ సమస్యలు పరిష్కరించడంలో వైసీసీ రెండు అడుగులు ముందుకు వేసి గ్రామ స్వరాజ్యం తెచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ రామగోవిందారెడ్డి, ఎంపీపీ వీరనారాయణ రెడ్డితో పాటు వైకాపా నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

వైసీపీకి షాకిస్తున్న బిటెక్ రవి

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల నియోజకవర్గంలో వైసీపీకి పులివెందుల అసెంబ్లీ టీడీపీ అభ్యర్థి బిటెక్ రవి వరుసగా షాక్ ఇస్తూనే ఉన్నారు. వైసీపీ నుంచి టీడీపీలోకి చేర్చుకోవడంలో బిటెక్ రవి ముందంజలో ఉన్నారు. తాజాగా శుక్రవారం లింగాల మండలంలో సుమారు 30 కుటుంబాలు వైసీపీని వీటి సైకిలెక్కారు. లింగాల మండల ఇన్‌చార్జి విశ్వనాథరెడ్డి,, దేవిరెడ్డి సంజీవరెడ్డిల అధ్వర్యంలో వీరందరూ బిటెక్ రవి సమక్షంలో టీడీపీ కండువాకప్పుకున్నారు. టీడీపీ విజయం కోసం తాము కృషి చేస్తామని భయ్యం భార్గవ్, భయ్యం భాస్కర్, భయ్యం ప్రతాప్, భయ్యం ఓబులేసు, భయ్యం ఎర్ర బయన్న, భయ్యం రాజు, ఉమ్మడి సూరి, మోహన్, నాగిరెడ్డిలు ఈ సందర్భంగా వెల్లడించారు.

.. ప్రక్రియపూర్తి

(మొదటి పేజీ తరువాయి) యంత్రాలు తరలించే వాహనాలకు జిపిఎస్ ట్రాకింగ్ ఉంటుందని, హై సెక్యూరిటీ ప్రోటోకాల్ ప్రకారం పటిష్ట పోలీస్ బందోబస్తుతో అన్ని పార్లమెంటు, అసెంబ్లీ నియోజకవర్గాలకు ఈవీఎం, వివిప్యాట్స్ యంత్రాలను తరలించడం జరుగుతుందన్నారు. మే 13వ తేదీ జరిగే పోలింగ్ ప్రక్రియకు సంబంధించి జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పగడ్బందీగా చేపట్టడం జరుగుతోందని ఇందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు ప్రతి ఒక్కరు పూర్తి సహాయ సహకారాలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో డ్వామా పీడీ మద్దిలేటి, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రతిపక్షాలు చేసే తప్పుడు వాగ్దానాలు నమ్మొద్దు

విశాలాంధ్ర - సుండుపల్లి : మండల ఎన్నికల మాచిరెడ్డిగారిపల్లి పంచాయతీలోని గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజంపేట అసెంబ్లీ అభ్యర్థి పాకేపాటి అమర్నాథ్ రెడ్డి, రాజంపేట నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు యర్రపురెడ్డి అజయ్ రెడ్డి,అజంత రాణి, మండల కన్వీనర్ రామస్వామి రెడ్డి,లతో పాటు మండల నాయకులు మాచిరెడ్డిగారిపల్లె సర్పంచ్ సరోజ ఘన స్వాగతం పలికారు ఊరూరా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు జననీరాజనం పలికారు. సందర్భంగా ఉమ్మడి కడప జిల్లా జడ్పీ చైర్మన్,వైసీపీ రాజంపేట అసెంబ్లీ అభ్యర్థి ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ ప్రతిపక్షాలు చేసే తప్పుడు వాగ్దానాలు నిరవేరవని గతంలో 2014లో 300 పైగా వాగ్దానాలు చేసి పసుపు కుంకుమ ఎలా చేశాడో మీఅందరికీ తెలుసని. గ్రామాలలో మీ అందరికీ పింఛన్ సజావుగా అందుతూ ఉంటే దానిని రానివ్వకుండా వాలంటీర్లపై ఫిర్యాదు చేసి ఎన్నికల కమిషన్కు ఫిర్యాదు చేసి కోర్టుకు వేసి పింఛన్ల కోసం పడిగాపులు కాసేటట్లు చేసింది చంద్రబాబు నాయుడేనని అన్నారు దీనివల్ల కొందరి వృద్ధుల ప్రాణాలను పట్టన పెట్టుకున్నాడని అన్నారు. సంక్షేమ పథకాలు మీకు రావాలంటే మళ్లీ జగనన్న సీఎం కావాలని సూర్యుడు మొలవక ముందే మీ ఇంటికి పింఛన్ రావాలన్న, అమ్మవడి, జగనన్న గోరు ముద్ద, ఆసరా,జగనన్న విద్యాధివేన,వసతి దీవెన, ఇలా ఎన్నో సంక్షేమ పథకాలు మీ ప్రతి ఇంట్లో లబ్ది జరిగి ఉంటే మీ అమూల్యమైన రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి వేయించి భారీ మెజా ర్టీతో గెలిపించాలని కోరారు. ధ్యేయం.అందుకనే ఇది జగనన్న ప్రభుత్వం మహిళల ప్రభుత్వం కాబట్టి మహిళలందరూ కూడా మరొక్కసారి జగనన్నను ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన బాధ్యత మహిళలందరి పైన ఉందని యర్రపురెడ్డి అజయ్ రెడ్డి అన్నారు ఎమ్మెల్యే అభ్యర్థి అకేపాటి అమర్నాథ్ రెడ్డి, ఒక ఓటు ,ఎంపీ అభ్యర్థి మిథున్ రెడ్డికి మరో ఓటు..రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని రాజంపేట నియోజకవర్గ అభివృద్ధికి రాష్ట్ర అభివృద్ధికి మహిళల అభ్యున్న తకు పాటుపడాలని కోరారు పలు గ్రామాలలో పర్యటించారు. ఈ కార్యక్రమంలో పూతిరెడ్డి శివా౼ండ్డి, ఆదాం, సర్పంచ్ ఆకుల శ్రీనివాసులు,బెల్లం సంజీవరెడ్డి, వీరంరెడ్డి శివారెడ్డి,మాజీ ఎంపీటీసీ మహేశ్వర్ రెడ్డి, మోహన్ రెడ్డి రమణ రెడ్డి,మోహన్ నాయక్, సుబ్బారామనాయక్, ఆలీ, సబ్జాన్, వేణుగోపాల్, జేఏసీ కన్వీనర్ రహమాన్ ఖాన్,మధుసూదన్ రెడ్డి, గంగరాజు,మాజీ ఎంపీటీసీ చంద్రనాయక్, మస్తాన్, అఫ్రీద్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

..కట్టుబానిసలు

(మొదటి పేజీ తరువాయి) పెంచుతారన్నారు. విభజన అంశాలల్లో ఏ ఒక్కటి నెరవేర్చలేదన్నారు. ఏపీకి ప్రత్యేకహెూదా, పోలవరం, రాజధాని నిర్మాణ బాధ్యత, కడపకు ఉక్కుపరిశ్రమ, రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాల అభివృద్ధికి ప్రత్యేక ప్యాకేజీ ఇవన్నీ బిజెపి ప్రభుత్వం విస్మరించందన్నారు. తనకు ఒక్కసారి అవకాశం కల్పిస్తే కమలాపురం నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానన్నారు. ఈ నెల 13వ తేదీన జరిగే ఎన్నికల్లో కంకి కొడవలి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఆయన విజ్ఞప్తిచేశారు. తులసిరెడ్డి మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో కడప పార్లమెంట్లో కమలాపురం అసెంబ్లీలో కమ్యూనిస్టు పార్టీ విజయ పతాకం ఎగరవేయడం తథ్యమన్నారు. బిజెపి దేశాన్ని అప్పుల భారత్ చేసిందన్నారు. రాష్ట్రంలో ,నిరుద్యోగం వికటాట్ట హాసం చేస్తోందని, శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయి మైనారిటీలు అభద్ర తాభావంతో ఉన్నారన్నారు. జగన్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్ప చేసిందన్నారు. జగన్ పాలనలో రాష్ట్రం అరాచక ఆంధ్ర ప్రదేశ్ గా అవతారమెత్తిందన్నారు. ల్యాండ్ ,శాండు ,వైను ,మైను, ఎర్రచందనం ,ఎర్రమట్టి ,సబ్సిడీ బియ్యం మాఫియాలు రాజ్యమేలుతున్నాయని ధ్వజమెత్తారు. పన్నుల మోత,చార్జీల వాత ,ధరల మోత ప్రజలను పీడిస్తున్నాయని తెలిపారు. కాంగ్రెస్ ప్రకటించిన గ్యారెంటీ పథకాలకు ప్రజల్లో విశేష స్పందన ఉందన్నారు. ప్రత్యేకించి వ్యవసాయ రుణాలు మాఫీ ,మహాలక్ష్మి పథకం ప్రజలపై విశేష ప్రభావం చూపుతున్నాయని తెలిపారు. ఐదు గ్యారెంటీతో కర్ణాటకలో, 6 గ్యారంటీలతో తెలంగాణలో, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినట్లే తొమ్మిది గ్యారెంటీలతో ఆంధ్రప్రదేశ్లో ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడం తథ్యం ఆయన ధీమా వ్యక్తంచేశారు.

Format C-1

Declaration about criminal cases

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation &Ors. Vs. Union of India &Anr.)

Name and address of candidate: **AMZATH BASHA SHAIK BEPARI, S/o Late Abdul Khader Shaik Bepari, R/o C-17-284 (NEW) 19/420 (OLD), S.F.S. Street, Kadapa YSR Kadapa District - 516001.**

Name of political party: **YUVAJANA SRAMIKA RYTHU CONGRESS PARTY**

Name of Election: **GENERAL ELECTION TO THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY.**

Name of Constituency: **126 - KADAPA ASSEMBLY CONSTITUENCY**

I AMZATH BASHA SHAIK BEPARI a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending criminal cases

Sl. No.	Name of Court	Case No. and Date	Status of Cases(s)	Section(s) of Acts concerned and brief description of offence(s)
1.	Hon'ble Judicial Magistrate of 1st Class Mydukur. YSR District AP	Crime No.418 of 2018 dated 08.08.2018	Charge sheet is not filed	U/Sec 341 IPC Punishment for wrongful restrain, U/sec 188 of IPC disobedience to orders duly promulgated by public servants, and U/sec 34 of IPC acts done by several persons in furtherance of common intention.

(B) Details about cases of conviction for criminal offences : NO

S.No.	Name of the Court and dates of orders	Description of offence & punishment imposed	Maximum punishment imposed
	NIL	NIL	NIL

House of people 126 Kadapa Assembly constituency

Sd/- AMZATH BASHA SHAIK BEPARI

126 - KADAPA ASSEMBLY CONSTITUENCY

టిడిపిలో చేరనున్న మాజీ ఎమ్మెల్యే కమలమ్మ

విశాలాంధ్ర-బద్వేల్ : మాజీ ఎమ్మెల్యే పిఎం కమలమ్మ కాంగ్రెస్ పార్టీని వీడి రేపు మాపో టిడిపి పార్టీలో చేరినట్లు టిడిపి నేతలు తెలిపారు గురువారం కడపలో ప్రజాగణం కార్యక్రమానికి హాజరైన టిడిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వద్దకు టిడిపి మాజీ ఎమ్మెల్యే కే విజయమ్మ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి రితీష్ రెడ్డి చంద్రబాబు సమక్షంలో చర్చలు జరిపారు. మాజీ ఎమ్మెల్యే కమలమ్మ తన అనుచరులతో భారీ స్థాయిలో టిడిపి పార్టీలో చేరుతున్నట్లు సమాచారం. మాజీ ఎమ్మెల్యే కమలమ్మ టిడిపి తీర్థం పుచ్చుకున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీకి బద్వేల్ నియోజకవర్గం లో గట్టి షాక్ తగిలినట్లు రాజకీయ విశేషకులు పేర్కొంటున్నారు. కూటమిలో రోజురోజుకు వలసలు పెరుగుతుండడంతో కూటమి సభ్యుల్లో జోష్ బాగా పెరిగింది.

రాబోవు ఎన్నికల్లో కూటమికే పట్టం

పీఠాధిపతి స్వామినాధన్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకే ప్రజలు పట్టంగట్టి ప్రభుత్వం ఏర్పాటు జరుగుతుందని దత్తాత్రేయ పీఠం పీఠాధిపతి స్వామి నాథన్ తెలిపారు. కడప నగరంలో ఆయన పర్యటించిన సందర్భం గా ఆయన వైఎస్ ఆర్ ప్రెస్ క్లబ్ లో మీడియాతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రస్తుతం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్నింటిలో ఫెయిల్ అయ్యారని, నవరత్నాలు పూర్తి గా ఫెయిల్ అయ్యాయన్నారు. పరిపాలన అస్తవ్యస్తంగా మారడంతో ప్రజలు మార్పు కోరుకుంటున్నార న్నారు. పరిపాలన అనుభవం ఉన్న వ్యక్తి చంద్రబాబు అయినందున మన ఖనిజ సంపదను వినియోగించి ఖజానాకు అవసరమైన నిధులు ఎన్డీయే కూటమి ద్వారా తీసుకొచ్చి మంచిపరిపాలన చేయగలడని చెప్పారు.ఎన్డీయే కూటమి ద్వారా ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు మంచి ఫలితాలు లభిస్తా యన్నారు.

జిల్లా రాకుండా అడ్డుకున్న పార్టీని ఓటుతో బుద్ధి చెప్పండి

విశాలాంధ్ర-మదనపల్లి: మదనపల్లి జిల్లా కాకుండా అడ్డుకున్న వైఎస్ఆర్ పార్టీని పార్టీకి ఓటుతో బుద్ధి చెప్పాలని మాజీ టోర్నమెంట్ చైర్మన్ నాదెండ్ల విద్యాసాగర్ టిడిపి సీనియర్ నాయకుడు గురు ప్రసాద్ పిలుపునిచ్చారు శుక్రవారం మదనపల్లి జిల్లా సాధన పై చర్చా కార్యక్రమం స్థానిక ఎన్టీఆర్ కళ్యాణ మండపంలో జరిగింది ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ మదనపల్లి జిల్లా కావడానికి అన్ని అర్హతలు ఉన్నాయన్నారు. మదనపల్లికి చరిత్ర పుటల్లో విశేష స్థానం ఉందన్నారు. మదనపల్లిలో చరిత్ర కలిగిన బీటీ కళాశాల రాయలసీమలోనే మొట్టమొదటి డిగ్రీ కళాశాలన్నారు. దక్షిణ భారతదేశంలోని మొట్టమొదటగా ఆరోగ్యపరంలో టీబీకి వ్యాక్సిన్ కూడా కనుగొన్న చరిత్ర ఉందన్నారు. అలాగే పేదవారి ఊటీ బుషివేణి స్కూలు ప్రముఖ జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్ పార్టీకి మదనపల్లిలోని అష్టం గుర్తుకు ఏర్పాటు చేసిన చరిత్ర కూడా ఉందన్నారు. జాతీయగీతానికి మొట్టమొదట బీటీ కళాశాలలో దాన్ని కూడా ఇక్కడే కట్టడం జరిగిందన్నారు. ప్రపంచ తత్వవేత్త అయిన జిడ్డు కృష్ణమూర్తి కూడా జన్మస్థలం మదనపల్లి అని గుర్తు చేశారు. వీటితోపాటు మదనపల్లికి జిల్లా కావాల్సిన అన్ని కార్యాలయాలు భవనాలతో పాటు స్థలం కూడా సరిపోయిన విధంగా ఉందన్నారు.దానితోపాటు మదనపల్లి చక్కటి వాతావరణం కూడా కలిగి ఉందన్నారు. మదనపల్లి ఒక ఎడ్యుకేషన్ హబ్బుగా ఏర్పడిందన్నారు. కాబట్టి ప్రజలు దీని దృష్టిలో ఉంచుకొని ఇప్పటికైనా జిల్లాయకొండ మోసం చేసిన వైఎస్ఆర్ పార్టీని ఓటు ద్వారా ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తులసి రామ్ నాయుడు రాటు కొండ మధుబాబు శ్రీనివాసులు వెంకటరత్నం రమణ సంఘం హరి నారాయణ శివన్న మదనపల్లి ప్రజలు పాల్గొన్నారు.

జగన్ పాలనలో ఆర్యవైశ్యులకు పెద్దపీట

కార్పొరేటర్ సూర్యనారాయణ

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆత్మార్పణ దినోత్సవాన్ని అధికారికంగా చేస్తామని తెలుగుదేశం తన ఎన్నికల మేనిఫెస్టోలో పొం దుపరిచడం ఏమిటని కార్పొరేటర్ సూర్య నారాయణ, ఆర్యవైశ్య నాయకులు పుల్లయ్య లు ప్రశ్నించారు. జరప దానికి మీరెవరిని, అమ్మవారి ఆత్మార్పణ జరపడానికి మీరు ఎవరని, ఆర్యవైశ్యులు వైభవోపేతంగా జరుపు కుంటారని తెలిపారు. శుక్రవారం కడప కార్యాలయం లో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ వాసవి అమ్మవారి దేవాలయాలు గతంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిధిలో ఉండేవని గుర్తు చేశారు. అయితే దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాం లో వాసవి అమ్మవారి దేవాలయాలను దేవాదాయ ధర్మా దాయ శాఖ పరిధి నుంచి తప్పించడం జరిగిందన్నారు. మళ్లీ ఎండోమెంట్ పరిధిలోకి వాసవి దేవాలయాలను తేవడానికి టిడిపి ప్రయత్నిస్తుందని విమర్శించారు. అలాగే ఆర్యవైశ్యులకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు ఇచ్చామని, ఆర్యవైశ్య పేదలకు రుణాలు కూడా ఇచ్చామని టిడిపి నాయకులు అబద్దాలు ప్రచారం చేస్తున్నారని బుయ్యబుటారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అలాగే ఆర్యవైశ్యుల పేదలకు అమ్మఒడి, ఆరోగ్యశ్రీ, ఇళ్లపట్టాలు, వృద్ధులకు పెన్షన్లు వంటివి పథకాలు ఇచ్చారని కొనియాడారు. ఆర్యవైశ్యులకు మంత్రి పదవితో పాటుగా ఇతర నామినేటెడ్ పోస్టులు కూడా ఇవ్వడం జరిగిందని తెలిపారు. నెల్లూరుకు పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాగా మార్చిన ఘనత సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కిందన్నారు. ఆర్యవైశ్యులకు చంద్రబాబు నాయుడు చేసింది ఏమీ లేదని విమర్శించారు. ఆర్యవైశ్యులు టిడిపి వెంట ఉన్నారని కొంతమంది అబద్దాలు ప్రచారం చేస్తున్నారని, అటువంటివి నమ్మద్దని ఆర్యవైశ్యులు జగన్ వెంటే ఉన్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు వంకదారి రాము, కొట్ర సంపత్, తేజ, కల్వ సతీష్, గోపాల్, భవనాసి కృష్ణారావు, వల్లూరు రమేష్, గురువయ్య పాల్గొన్నారు.

ఇండియా కూటమి అభ్యర్థిని గెలిపించుకుందాం

విశాలాంధ్ర- పీలేరు : ఇండియా కూటమి అభ్యర్థి కాంగ్రెస్ పార్టీ నాయకుడు సోమశేఖర్ రెడ్డిని గెలిపించు కుందామని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి టిఎల్ వెంకటేష అన్నారు స్థానిక పీలేరు పట్టణంలో ఉన్నటువంటి ఏఐటీయూసీ కార్యాలయంలో సిపిఐ అనుబంధ సంఘాలముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది ఈ కార్యక్రమానికి ఇండియా కూటమి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సోమశేఖర్ రెడ్డి హాజరై ఈ ఎన్నికల్లో ఈ నియోజకవర్గంలో హస్తం గుర్తుపై ఓటేసి తనను గెలిపించాలని కోరడం జరిగింది దేశంలో ఇండియా కూటమి అధికారంలోకొస్తే రాష్ట్రానికి రావలసిన ప్రత్యేక హోదా , వెనుకబడిన ఉత్తరాంధ్ర రాయలసీమకు రావలసిన ప్రత్యేక నిధులు మంజూరు అవుతాయని వారన్నారు దేశంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వ రంగ సంస్థలన్నీ ప్రైవేటు పరం చేస్తూ దేశంలోని యువతకు ప్రభు త్వ ఉద్యోగాలు దూరం చేస్తున్నారని వారు అన్నారు సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి టీఎల్ వెంకటేష్‌లి మాట్లాడుతూ రాష్ట్రానికి ద్రోహం చేసిన బిజెపితో ప్రత్యక్షంగా జతకట్టి న టిడిపిని పరోక్షంగా జతకట్టిన వైసిపి నే ఓడించి తీరాలని పిలుపు నివ్వడం జరిగింది జనసేన అధ్యక్షు లు ప్రత్యేక హోదా గురించి మాట్లాడుతూ బిజెపి పాచిపోయిన లడ్డు ఇచ్చిందని విమర్శించిన ఆయన నేడు అదే పార్టీతో జతకడం చూస్తుంటే వీరి ఆధ్వర్యంలో రాష్ట్రం ఎటు పోతుందో అర్థం అవుతుందన్నారు రాష్ట్రం, దేశం, అభివృద్ధి చెందాలంటే ఖచ్చితంగా ఇండియా కూటిని గెలిపించు కోవాలని వారన్నారు.అధికార ప్రతిపక్ష పార్టీలు రెండు కూడా దేశంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పార్లమెంటులో అనేక దొంగ చట్టాలు తెచ్చిన వాటికి మద్దతిస్తూనే ఉన్నారని ఇక్కడ మాత్రం ఒకరి మీద ఒకరు విమర్శలు చేసుకుంటూ కపట నాటకం ఆడుతున్నారని వీరందరికీ బుద్ధి చెప్పాలంటే మన ఇండియా కూటమి అభ్యర్థులను దేశంలో గెలిపించు కోవాలని వారన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దుబ్బా శ్రీకాంత్ ఏ ఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి నరసింహులులి, డప్పు కళాకారుల సంఘం జిల్లా కార్యదర్శి శ్రీనివాసులులి, శ్రీరాములు, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారంలో షాజహాన్ బాష

విశాలాంధ్ర- మదనపల్లి: పట్టణంలో 35వ వార్డు నందు ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ భాషా తో కలిసి ప్రచారం లో పాల్గొన్న తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు ఇంటింటి ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ మదనపల్లి అభివృద్ధి జరగాలన్న యువత ఉద్యోగాలు రావాలన్నా ఎన్డీఏ అభ్యర్థులకు గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు బాబు రెడ్డి, టౌన్ బ్యాంక్ మాజీ చైర్మన్ విద్యాసాగర్, రామాంజినేయులు, అనిత, మాజీ కౌన్సిలర్ ఆంజనేయులు,మున్నా నాయక్, చంద్ర, వెంకటేష్, నాగరాజు మరియు తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

కామసముద్రంలో వైసీపీ ఇంటింటా ప్రచారం

విశాలాంధ్ర-లింగాల: లింగాల మండలం కామసముద్రం గ్రామంలో శుక్రవారం వైసీపీ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైసీపీ అభ్యర్థులకు మద్దతుగా మండల ఇన్చార్జి డాక్టర్ అభిషేక్‌రెడ్డితో పాటు శాసన మండలి మాజీ ఉపాధ్యక్షుడు సతీష్ రెడ్డిలు ఇంటింటా ప్రచారం చేశారు. ఈ నెల 13వ తేదీన జరిగే ఎన్నిల్లో పులివెందుల అసెంబ్లీ అభ్యర్థి వైఎస్ జగన్, కడప లోక్‌సభ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డిల ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని వారు ప్రజలకు విజ్ఞప్తిచేశారు. కాగా వైఎస్ భాస్కర్‌రెడ్డికి బెయిల్ వచ్చిన సందర్భంగా వారు కేక్ కట్‌చేశారు.

టిడిపిలో చేరిన పాలకొండ దేవస్థానం చైర్మన్ దేసు సుబ్బారెడ్డి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : పాలకొండ దేవస్థానం చైర్మన్ దేసు బ్బారెడ్డి శుక్రవారం తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసులు రెడ్డి అసెంబ్లీ అభ్యర్థి మాధవి రెడ్డి సమక్షంలో ద్వారకా నగర్ లోని శ్రీనివాసరెడ్డి నివాసంలో కండువా కప్పి పార్టీ లో కి ఆహ్వానించారు. ఈ సందర్భంగా దేసు సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఎన్డీఏ మేనిఫెస్టో కు ఆకర్షితులై మరియు శ్రీనివాస రెడ్డి మీద అభిమానంతో పార్టీ లో చేరుతున్నానని తెలిపారు. ఈ కార్యక్రమం లో కుసుమా కుమారి , సానపు రెడ్డి శివకొండ రెడ్డి, నవేనేశ్వర్ రెడ్డి,ప్రసాద్ రెడ్డి,రాంప్రసాద్ రెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ నాయకులు బోవిళ్ల రాజగోపాల్‌రెడ్డి మృతి



విశాలాంధ్ర-అట్లూరు : తెలుగుదేశం పార్టీ మండల మాజీ అధ్యక్షుడు బొవిల్ల రాజగోపాల్ రెడ్డి (77) శుక్రవారం స్వర్గస్తులయ్యారు. ఆది నుంచి తెలుగుదేశం పార్టీకి అండదండగా ఉన్న రాజగోపాల్ రెడ్డి మృతి మండల వాసులను కలిచి వేసింది. మరణ వార్త విని వివిధ మండలాల్లో నుంచి పార్టీలకు అతీతంగా నివాస గృహానికి చేరుకుని నివాళు లర్పించారు.

కాంగ్రెస్ పార్టీలోకి 30 కుటుంబాలు చేరిక

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : కాంగ్రెస్ పార్టీలోకి దమ్మనపల్లె గ్రామంలో 30 కుటుంబాలు టీడీపీ, వైసీపీ నుంచి కాంగ్రెస్‌లోకి పలువురు చేరారు. దేవా, శేఖర్, సునీల్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అభ్యర్థి విజయ జ్యోతి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ అధ్యక్షుడు అన్వర్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుమంత్ కుమార్, బద్వేలు యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాషా, సీపీఐ మండల కార్యదర్శి మస్తాన్, సీపీఎం మండల కార్యదర్శి భైరవ, కేశవ, సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వైకాపా నుండి 40 కుటుంబాలు టీడీపీ లోకి చేరిక

విశాలాంధ్ర - మైదుకూరు : దువ్వూరు మండలం భీమునిపాడు ఎస్‌సి కాలనీకి చెందినా వైకాపా నాయకులు జ్యేష్ఠది దేవరత్నం, సామెల్, దేవానందం, ఓబులేసు, రాజు, రాజా, విక్కీ రమేష్, కాలేబు, ఆనంద్, సుజిత్, సందీప్, బిర్రు ప్రసాద్, జంగం సుబ్బ రాయుడు తదితరులు 40 కుటుంబాలు రామాంజనేయరెడ్డి, ఓబులేసు ఆధ్వర్యంలో మైదుకూరు నియోజకవర్గ ఎన్డీఏ కూటమి అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ సమక్షంలో టీడీపీ లో చేరినారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రమణా రెడ్డి, సంజీవ రెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జ్ సయ్యద్ గౌస్ పీర్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలోని చిన్నచౌక్ పురవీధులలో కాంగ్రెస్ పార్టీ కడప పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ సయ్యద్ గౌస్ పీర్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. జాతీయ స్థాయిలో కాంగ్రెస్ పార్టీకి అద్భుతమైన స్పందన వస్తుందని తెలిపారు. ప్రజలకు అన్ని విధాలుగా మేలు జరగాలంటే జాతీయ కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. కడప ఎంపీ అభ్యర్థిగా వైయస్ షర్మిలమ్మ, కడప ఎమ్మెల్యే అభ్యర్థిగా అఫ్జల్ ఖాన్ కు ఓటు వేసి, అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని తెలిపారు. సయ్యద్ గౌస్ పీర్ చెరుకు రసం తయారు చేసి ఓట్లు వెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

దిగ్విజయంగా ముగిసిన కేజీసెట్-2కే 24

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కే.ఎస్.ఆర్.ఎం ఇంజినీరింగ్ కళాశాల మరియు కే.ఎల్.ఎం.మహిళా ఇంజినీరింగ్ కళాశాల వారి సంయుక్త ఆధ్వర్యంలో ఇంటర్ ఉత్తీర్ణులై, ఇంజినీరింగ్ చేయాలనే విధ్యార్థులకు కేజీసెట్-2కే 24 దిగ్విజయంగా నిర్వహించారు. గత మూడు రోజులుగా ఉదయం మరియు మధ్యాహ్నం రెండు విడతలలో నిర్వహించిన ఈ పరీక్షకు రాయలసీమలోని వివిధ జిల్లాల నుండి 3900 మంది హాజరు అయ్యారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి.ఎస్.ఎస్.మూర్తి తెలిపారు. ఈ కేజీసెట్-2కే24 ఏపీ ఎంసెట్ తరహా లో నిర్వహించడం జరిగిందన్నారు. ఈ పరీక్ష రాయడం పట్ల విద్యార్థిని,విద్యార్థులకు త్వరలో జరగనున్న ఏ.పీ.ఎంసెట్ పరీక్ష ప్రశ్నలపై మంచి అవగాహన కలిగిందని కేజీసెట్2కే 24 నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు కళాశాలలో కల్పించిన వసతులు, భోజన సదుపాయాలు చక్కగా ఏర్పాట్లు చేయటం పట్ల,వారు కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి (నాని)కి కృతజ్ఞతాభినందనలు తెలియజేశారు. కళాశాలలో కేజీసెట్ మూడు రోజులు పాటు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చక్కగా ముగిసినందుకు సెట్ నిర్వాహకులను,బోధన,బోధనేతర సిబ్బందిని, అధిక సంఖ్యలో విద్యార్థులను కేజీసెట్ కు పంపినందుకు సహకరించిన వివిధ కళాశాల యాజమాన్యానికి,విధ్యార్థుల తల్లి తండ్రులకు ప్రత్యేక

కృతజ్ఞతలను ఈ సందర్భంగా తెలియజేశారు. కళాశాలలో జరిగిన కేజీసెట్- 2కే 24 నిర్వాహణలో కళాశాల కరస్పాండెంట్ ట్రెజరర్ శ్రీమతి కందుల రాజేశ్వరమ్మ గారు, వైస్ చైర్మన్ శ్రీ కందుల మదన్ మోహన్ రెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి (నాని),ప్రిన్సిపల్ డాక్టర్ వీ.ఎస్.ఎస్. మూర్తి, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ టి నాగేశ్వర ప్రసాద్ , కే.ఎల్.ఎం మహిళా ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ యం.వి.రత్నమ్మ, అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ పి ప్రేమ్ కుమార్, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ సెల్ విభాగం సీనియర్ ఆఫీసర్ ఆర్ నాగరాజు, కేజీసెట్ 2కే24 కన్వీనర్,డీన్ ఆఫ్ అడ్మిషన్స్ టి. కిషోర్ కుమార్, కేజీసెట్-2కె24 కార్య నిర్వాహక సిబ్బంది, టెక్నికల్ సిబ్బంది, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాంత్ రెడ్డి ప్రచారానికి అడుగడుగునా జన నీరాజనం...

విశాలాంధ్ర-రాయచోటి: చిన్నమండెం మండలం చాకిబండ పురవీధులు అభిమానుల పూల జల్లుల అభిమానుల కేరింతల మధ్య ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డికిఅభిమానులు, మహిళలు అడుగడుగునా, ప్రతి ఇంటా నీరాజనం పలికారు. చాకిబండ పురవీధులలో శాసన మండలి ... డిప్యూటీ చైర్ పర్సన్ జకీయా ఖానం,మాజీ ఎంఎల్ఏ రమేష్ కుమార్ రెడ్డి, జెడ్ పి మాజీ వైస్ చైర్మన్ దేవనాధ రెడ్డి, మాజీ జెడ్ పి టి సి కుటుంబ సభ్యులు కంచం రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి,సాయిపీర్,మాజీ ఎంపిటీసీ వెంకట్రామిరెడ్డి,ప్రతాప్ రెడ్డి, షకీల్ తదితరులుతో కలసి శ్రీకాంత్ రెడ్డి నిర్వహించిన ప్రచారానికి అడుగడుగునా జన నీరాజనాలు లభించాయి. మహిళలు కర్పూర హారతులు పట్టారు. స్థానిక అభిమానులు, వారి దుకాణాలు, నివాసాలు వద్ద దారిపొడవునా పూల దండలుతో సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. నేతలకు మైనారిటీ సోదరులు రక్షా బంధన్ ను కట్టారు. నాలుగు రోడ్ల చావిడి వద్ద క్రేన్ తో ఏర్పాటు చేసిన గజమాల చాకిబండ వాసుల అభిమానానికి నిదర్శనమైంది చాకిబండ లోని బస్ స్టాండ్ రోడ్,చావిడి కుంట, గుంత బజార్, బ్యాంకు వీధి, మసీదు వీధి,బండ వీధి, ఆంజనేయ స్వామి వీధులలో జనం ఇంటి ముంగిటకు వచ్చిన శ్రీకాంత్ రెడ్డి కి అభిమానాలుతో స్వాగతాలు పలుకుతూ మీ విజయంలో ముందుంటామని వారు మాట ఇచ్చారు. శ్రీకాంత్ రెడ్డిని అక్కున చేర్చుకున్న ముస్లిం కుటుంబాలు... : ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డిని చాలిబండలో ముస్లిం కుటుంబాలు అక్కున చేర్చుకున్నాయి. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్ హయాంలోనే తమకు 4 శాతం రిజర్వేషన్లు కల్పించడం జరిగిందని వారు శ్రీకాంత్ రెడ్డి ఎదుట గుర్తుకు చేసుకున్నారు. నేడు సీఎం జగన్ మైనారిటీల అభ్యున్నతికి కృషి చేస్తున్నారని, ఉర్దూను రెండో అధికార భాషగా గుర్తించారని, ప్రభుత్వ నామినేటెడ్ పదవుల్లో ఊహించనివిధంగా మైనారిటీలకు అగ్రతాంబూలం ఇచ్చారని,సబ్ ప్లాన్ ఏర్పాటు, మౌజం, ఇమామ్ సంక్షేమానికి సీఎం జగన్ కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో అధ్యక్షుడు గోవర్ధన్ రెడ్డి, వైసీపీ నాయకుడు రంగా రెడ్డి,బాబు రెడ్డి, సర్పంచ్ జమిలా బేగం ఎంపీటీసీ శ్రీరాములు, జేసీయస్ మండల కన్వీనర్ చుక్కా అంజనప్ప, జిన్నా సేవాసంస్థ అధ్యక్షుడు జిన్నా షరీఫ్,వైసీపీ నాయకులు ఇర్ఫాన్, మహమ్మద్, నూర్, ఉమర్,శివ, నాగభూషణ్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి,రామాంజులు రెడ్డి, చిన్న నాగిరెడ్డి, రెడ్డెయ్య,చినప రెడ్డి,శ్రీను బుడ్డ, వెంకట్రాద్రి, కృష్ణ రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, దేవేంద్ర రెడ్డి,మాజీ సర్పంచ్ సలీం, షారుల్లా, సత్యం, చంద్ర, రెడ్డెప్ప రెడ్డి, శివా రెడ్డి, గంగప్ప, కృష్ణ, బ్రహ్మానందం, రవి, గోపాల్,రమేష్, ఎంపీటీసీలు ఎజాస్ అలీ ఖాన్, శ్యామ్ చంద్ర, నరసయ్య స్వామి, రమణ,రమేష్ ,రెడ్డెప్ప, గంగులయ్య, వెంకటప్ప నాయుడు, సర్పంచులు లక్ష్మీ రెడ్డి, మునల్ రెడ్డి,కళ్ళు రమణ, దామోదర్, ఆఫ్రోజ్, లోకేశ్వర్ రెడ్డి, నజీర్ అహమ్మద్, ,బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ రమణ, కో ఆప్షన్ గౌస్ సాబ్,వైసీపీ నాయకులు జయ శంకర్ రెడ్డి,జాబిద్, సజాదు, జహీర్, బురన్ ఖాన్,చంద్ర రెడ్డి, మహేశ్వర రెడ్డి, దేవేంద్రర్ రెడ్డి, రెడ్డి భూషణ్ రెడ్డి,తౌఫిక్, అజ్రు,భాస్కర్,వెంకీ, గురునాథ్ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికులకు కొబ్బరినూనె చెప్పులు, టోపీలివ్వాలి

విశాలాంధ్ర-సుండుపల్లె : సుండుపల్లి టౌన్‌లో గ్రామ పంచాయతీలో తీవ్రమైన ఎండలో పని చేస్తున్న కార్మికుల కు

కొబ్బరినూనె చెప్పులు టోపీ లు మాస్కులు గ్లోజు లు ఇవ్వాలని సి ఐ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ. రామాంజులు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో జరిగిన కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తీవ్రమయిన మండుటెండ లో ప్రజానీకం కొరకు పనిచేస్తున్న వర్కర్లకి మజ్జిగతో పాటు మరి కొన్ని కనీస సౌకర్యాలు కల్పించాలని పంచాయతీ కార్యదర్శి సురేష్ కి వినతిపత్రం కార్మికులతో కలసి అందజేశారు. గ్రామపంచాయతీ కార్మికులకు 5 నెలలు స్వచ్ఛ భారత్ కార్మికులకి 2నెలలు పెండింగ్ జీతం వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. బ్యాంకు అకౌంట్ ద్వారా వేతనాలు ఇవ్వడంతో పాటు ఈయస్ ఐ,పియఫ్ అమలు చేయాలన్నారు. పనిముట్లు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మిక సంఘం నాయకులు యన్. ఓబులేసు జి.శర మండ బి.కృష్ణయ్య, యం. రాజబాబు జి.వెంక టయ్య ఓబుళమ్మ, అనూసూయమ్మ రామసుబ్బమ్మ యల్లమ్మ లు పాల్గొన్నారు.

అంతు పట్టని ముక్కారూపానందరెడ్డి వ్యూహం

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: తెలుగుదేశంపార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కారూపానందరెడ్డి రాజకీయ వ్యూహం అంతు పట్టడంలేదు. ఎప్పుడు ఏ టైంలో ఎక్కడ ఉంటారో అంతుపట్టడం లేదు. రాజకీయ మలుపులు తిప్పుతున్నాడు. వైసిపి అసంతృప్తులకు గాలం వేసి కూటమిలోకి లాగి బలోపేతమే లక్ష్యంగా ముందుకు దూసుకుపోతున్నారు. నియోజకవర్గంలోని 5 మండలాలు రైల్వేకోడూరు ఓబులవారిపల్లి చిట్వేల్ పుల్లంపేట పెనగలూరు మండలాలలో పర్యటించి కూటమికి తిరుగులేని ఆధిక్యం సాధిస్తున్నారు. తన రాజకీయ అనుభవాన్ని ప్రదర్శించి కూటమి అభ్యర్థులు ఎమ్మెల్యే అభ్యర్థి అరవ శ్రీధర్ గ్లాస్ గుర్తుపైన రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి కమలం గుర్తుపై ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించి అభివృద్ధిలో నియోజకవర్గ రూపురేఖలు మార్చి వేయడానికి అహర్నిశలు కృషి చేస్తున్నారు. తన అనుచరులు కూడ పూర్తి సహకారం అందిస్తూ కూటమిని బలోపేతం చేస్తున్నారు.

మీట్స్‌లో జాతీయస్థాయి సాంకేతిక సింపోజియం

విశాలాంధ్ర-మదనపల్లె: అంగళ్ళు సమీపంలో గల మదనపల్లె ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్‌లో డిపార్ట్మెంట్ ఆఫ్ సివిల్ ఇంజనీరింగ్ విభాగము వారు జాతీయ స్థాయి సాంకేతిక సింపోజియం "సీటా - 2024" ను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిఆర్ రాజగోపాల్, మదనపల్లె జల వనరులు శాఖ సూపెరింటెండింగ్ ఇంజనీర్ పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రతి సివిల్ ఇంజనీర్‌కు సివిల్ ప్రాజెక్టులో సెర్వే, నాణ్యత అంచనా, ప్రాజెక్ట్ ఎగ్జిక్యూషన్ వంటివి చాల ఉపయోగం దుతాయని, ఈ దశలలో విద్యార్థులు తమ నైపుణ్యాలను మెరుగుపర్చుకోవాలని అన్నారు. సుమారు యాభై సంవత్సరాల క్రితం, నీరు అనంతమైన వనరు అనే అభిప్రాయం ఉండేది. అప్పటి జనాభా, ప్రస్తుత జనాభాలో సగం కంటే తక్కువ ఉండేది.ప్రస్తుతం నదుల నుండి తీసుకుంటున్న నీటి పరిమాణంలో మూడవ వంతు మాత్రమే అప్పట్లో అవసరమయ్యేది. నేడు, నీటి వనరుల కోసం పోటీ పెరిగింది. నీటిని సక్రమమైన పద్ధతుల ద్వారా నీటి నిల్వలు చేయడానికి ప్రాజెక్ట్స్ ని నిర్మించుకోవాలన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సి. కమల్ బాషా మాట్లాడుతూ ఈ జాతీయ స్థాయి సాంకేతిక సింపోజియం కు దేశ నలుమూలల నుంచి సుమారు 150 మంది విద్యార్థులు టెక్నికల్ పేపర్ ప్రెజెంటేషన్, ప్రాజెక్ట్ ఎక్స్‌పో, ఆటో క్యాడ్ డ్రాయింగ్ మరియు వెబ్ డిజైనింగ్ ఈవెంట్ లలో పాల్గొనడానికి వచ్చారని అని అన్నారు. విభాగాధిపతి డాక్టర్ దీపాంకర్ రాయ్ మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించడానికి ప్రోత్స హించిన కళాశాల కరెస్పాండంట్ డాక్టర్ యెన్. విజయ భాస్కర్ చౌదరికి మరియు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల కు కృతతలు తెలియజేసారు. కో ఆర్డినేటర్ డాక్టర్ లిప్స మిశ్ర, డాక్టర్ వై సుధీర్ కుమార్, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

టిడిపి ఇంటింటా విస్తృత ప్రచారం

విశాలాంధ్ర- రామసముద్రం: ఎన్నికల్లో భాగంగా తెలుగుదేశం పార్టీ శు క్రవారం ఇంటింటా తిరిగి విస్తృత ప్రచారం చేస్తోంది మండల కేంద్రమైన రామసముద్రంలో మండల పార్టీ అధ్యక్షుడు గౌని వారి విజయకుమార్ గౌడ్, గౌని వారి శ్రీనివాస్ గౌడ్, సర్పంచ్ గౌని వారి కవిత ఇంటింటా తిరిగి ఎమ్మెల్యే అభ్యర్థిగా షాజహాన్ బాషా కు ఎంపీ అభ్యర్థిగా కిరణ్ కుమార్ రెడ్డిలకు సైకిల్ కమలం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. అలాగే తెలుగుదేశం పార్టీ నాయకులు స్థానికం రాజేష్ ఇంటింట ప్రచారం చేశారు మాజీ మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణంరాజు యాదవ్ వులపాడు పంచాయతీలో ఇంటింటా తిరిగి సైకిల్ కమలం గుర్తుపై ఓటు వేసి తమ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. మండల తెలుగు యువత అధ్యక్షుడు ప్రశాంత్ రెడ్డి మాలేనత్తం పంచాయతీలో విస్తృతంగా ఎన్నికల ప్రచార నిర్వహించారు తెలుగుదేశం పార్టీ సూపర్ సిక్స్ పథకాలు తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి మేనిఫెస్టోలో పొందుపరిచిన పథకాలను ప్రజలకు వివరించారు .రైతులకు ఏడాదికి 20000 మహిళలకు అలాగే 3 ఉచిత సిలిండర్లు ఇవ్వనున్నట్లు తెలిపారు ఓటర్లు అభివృద్ధి సంక్షేమానికి పట్టం కట్టాలని చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రి చేయాలని చెప్పారు.

కలప అక్రమార్కులకు పండగే పండగ

ఎన్నికల బిజీలో అధికారులు
కలప రవాణాలో అక్రమార్కులు

విశాలాంధ్ర-రామసముద్రం: కలప అక్రమ రవాణా దారులకు పండగే పండుగని ప్రజలు బహిరంగంగానే మాట్లాడుకుం టున్నారు. అధికారులు ఎన్నికల సందర్భంగా బిజీబిజీగా ఉన్నారు. దీంతో యదేచ్చగా కలప అక్రమ రవాణా జరుగుతోంది ఇష్టారాజ్యంగా చింత చెట్లను విచ్చలవిడిగా తొలగిస్తున్నారు. వాల్టా చట్టం అడుగడుగున నిర్లక్ష్యానికి గురవుతోంది. ఇప్పటికైనా సంబంధిత అటవీ,రెవిన్యూ అధికా రులు స్పందించి అక్రమ కలప రవాణా పై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

రాష్ట్రానికి చంద్రబాబు పాలన అవసరం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : రాష్ట్రానికి చంద్రబాబు పాలన అవసరమని తెలుగుదేశం పార్టీ కడప నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ జ్ వి ఎస్ అమీర్ బాబు సీనియర్ నాయకులు తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి ఆలం ఖాన్ పల్లె లక్ష్మీ రెడ్డి లు అన్నారు శు క్రవారం కడప నగరంలోని 47 వ డివిజన్ లో కడప అసెంబ్లీ అభ్యర్థి మాధవి రెడ్డి పార్లమెంట్ అభ్యర్థి భూపేష్ రెడ్డి విజయం కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించామని తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిన్న వదిలిన కూటమి మేనిఫెస్టో దెబ్బతో వైసిపి గాలిలో కొట్టుకొని పోవడం ఖాయమని కూటమి అభ్యర్థులందరూ దాదాపు 160 మంది గేలుస్తున్నారని చెప్పి కచ్చితంగా మళ్ళీ నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావడం ఖాయమని అన్నారు. ఆయన ముఖ్యమంత్రి అయితే ప్రతి ఇంటికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు మరియు మహిళలకు తల్లికి వందనం కింద ప్రతి ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి సంవత్సరానికి 15000 చొప్పున ఇవ్వడం జరుగుతుంది మరియు ప్రతి మహిళ ఎక్కడికి వెళ్లిన బస్సులలో ఆర్టీసీ చార్జీలు ఫ్రీ. నిరుద్యోగ భృతి కింద ప్రతి ఒక్క యువకునికి 3000 రూపాయలు, ఇవ్వడం జరుగుతుంది. మరియు వికలాంగులకు నెలకు 6000 పింఛను, వృద్ధులకు 4000 పింఛను ఇటువంటి మరెన్నో మంచి మంచి పథకాలు అన్ని మనకు రావాలంటే మళ్ళీ మనందరం తిరిగి నారా చంద్రబాబు నాయుడు గారిని ముఖ్యమంత్రిని తప్పకుండా చేసుకోవాలని చెప్పి ఆయన ముఖ్యమంత్రి అయితేనే ఈ రాష్ట్రం గాడిన పడుతుంది అని చెప్పి వీరు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కడప తెలుగు యువత నగర అధ్యక్షులు మేకల వెంకటేష్ యాదవ్, కడప నగర ఉపాధ్యక్షులు మరియు ప్రముఖ న్యాయవాది లింగాల శివ శంకర్ రెడ్డి , 47 వ డివిజన్ ఇంచార్జ్ కొండ్రెడ్డి జనార్దన్ రెడ్డి, 15 బూతు ఇంచార్జ్ అన్నపూర్ణ , మధుసూదన్,తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి కోవెలకుంట్ల శ్రీనివాసులు , పద్మశాలి రాష్ట్ర సాధికార కమిటీ సభ్యులు మాన కోదండరాం , 6 వ డివిజన్ సీనియర్ నాయకులు ఇప్పర్ల నాగేంద్ర నాయుడు,రాష్ట్ర మైనార్టీ ప్రధాన కార్యదర్శి నాసర్ అలీ, నరేంద్ర, ఐ టి డి పి కడప నగర అధ్యక్షులు డాక్టర్ జి వరకుమార్, నాదెళ్ల దస్తగిరి ,మహిళా నాయకురాలు పావని, సుప్రియ, తదితరులు పాల్గొన్నారు.

మదనపల్లెలో ఘాతుకం

చేనేత కార్మికున్ని కత్తితో పొడిచి హత్యాయత్నం

పేగులు బయటకు రావడంతో బాధితుని పరిస్థితి విషమం

విశాలాంధ్ర-మదనపల్లి : మదనపల్లె లో శుక్రవారం చేనేత కార్మికుని పై తన ప్రత్యర్థి కత్తితో పొడిచి హత్యాయత్నానికి పాల్పడ్డాడు. తీవ్ర కలకలం రేపిన ఘటనపై రెండవ పట్టణ పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.. మదనపల్లె నీరు గట్టు వారి పల్లెలో కాపురం ఉంటున్న వెంకటరమణ కుమారుడు సాంబశివ (39) చేనేత కార్మికునిగా పనిచేస్తున్నాడు. కూలి మగ్గాలు నేర్చుకునే జీవనం సాగిస్తున్న సాంబశివుకు అదే ప్రాంతానికి చెందిన ఓ వ్యక్తితో గొడవపడ్డాడు. దీంతో ఆగ్రహించిన ప్రత్యర్థి తన చెంతనున్న కత్తితో పొట్టలో పొడవడంతో పేగులు బయటకు వచ్చి తీవ్ర అస్వస్థతకు గురి అయ్యాడు. స్థానికులు గమనించి బాధితున్ని వెంటనే చికిత్స కోసం మదనపల్లి జిల్లా ఆస్పత్రికి తరలించారు. అత్యవసర విభాగం డాక్టర్లు ప్రథమ చికిత్స అందించి అతని పరిస్థితి విషమంగా ఉందనితిరుపతికి రెఫర్ చేశారు. అనంతరం అక్కడి నుంచి కుటుంబీకులు బాధితున్ని బెంగళూరుకు తరలించారు. ఘటన పై రెండవ ఘటన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

జాతీయ కీటక జనిత వ్యాధులపై అవగాహన

మలేరియా సబ్ యూనిట్ అధికారి నరసింహారెడ్డి

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : బి. కోడూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని విలేజ్ హెల్త్ క్లినిక్ మరియా సచివా లయం పెద్దుల్లపల్లి గ్రామములో ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. జాతీయ కీటక జనిత వ్యాధులపై వైద్య సిబ్బం దికి ఆశా కార్యకర్తలకు, గ్రామ ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని మలేరియా సబ్ యూనిట్ అధికారి టి.నరసింహారెడ్డి నిర్వహించారు. అంటు వ్యాధులు, వ్యక్తి గత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, దోమలార్వా నియంత్రణ, డెంగు మలేరియా, చికున్ గున్య, ఫైలేరియా జబ్బుల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని, ప్రజలు దోమల పట్ల తగు జాగ్రత్తలు పాటించాలని, దోమ కాటునుండి రక్షించు కోవడం కోసం దోమ తెరలు వాడాలని ఇంటి పరిసరాలు పరిశుభ్రముగా ఉంచుకోవాలని మలేరియా సబ్ యూనిట్ అధికారి నరసింహారెడ్డి ఆరోగ్య విద్యద్వారా తెలిపారు. వైద్య సిబ్బంది, యమ్ఎల్‌హెచ్‌పీలు, ఆశా కార్య కర్తలు ప్రతి శుక్రవారం, ఫ్రైడే డ్రై డే, కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటికి వెళ్లి దోమ లార్వా పరీక్షలు చేసి లార్వా వున్న తొట్లు, స్తంపులు, ఓవర్ హెడ్ నీటి ట్యాంకులు శుభ్రం చేసుకోని ఒక గంట తర్వాత నీళ్లు పట్టుకోమని ప్రజలకు చెప్పాలని నరసింహారెడ్డి కోరారు. డ్రైనేజ్‌లలో నీరు నిల్వ లేకుండా చూడాలని దోమ లార్వా నియంత్రణ కు అబేట్ ద్రావణం పిచికారీ చేయాలని తెలిపారు. జ్వరం, తల నొప్పి వున్న వారికి రక్తపు పూతలు తీసి ల్యాబ్‌కు ప్రతి బుధవారం, ప్రతి శనివారం పంపాలన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని వైద్య సిబ్బందిని, యమ్ఎల్‌హెచ్‌పీని ఆశా కార్యకర్తలను నరసింహారెడ్డి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం నూర్జహాన్, ఎంఎల్‌హెచ్‌పి అశ్వని, ఆశా కార్యకర్త, మంజుల, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

దళిత ఉద్యమ నేత

ఎల్.డి కానిస్టేట్‌కి ఘన నివాళి

విశాలాంధ్ర - బద్వేలు : శుక్రవారం బద్వేల్ పట్టణంలోని ఆర్‌సిఎం పాఠశాలలో దివంగత దళిత నేత కానిస్టేట్ వర్ధంతి కార్యక్రమం జరిగింది. దళిత నాయకులు ఓవైసీ ప్రసాద్ అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా దళిత నాయకులు సంఘమిత్ర సొసైటీ అధ్యక్షులు సుద్దల పెంచలయ్య విద్యావేత్త తలారి రత్నం మాట్లాడుతూ బద్వేల్ ప్రాంతంలో దళితుల పట్ల వారి అభివృద్ధికి విశేష కృషిచేసిన్న మహనీయులు దివంగత ఎల్ డి కానిస్టేంట్ అని అన్నారు. బద్వేల్ తాలూకాలో దళిత ఉద్యమ స్ఫూర్తి ప్రదాత కాన్స్టంట్ అన్నారు. బద్వేల్ తాలూకా మున్సిల్లి మొదలుకొని సావిశెట్టి పల్లె వరికుంట్ల గ్రామాలలో దళితులపై జరిగిన దాడులను ఖండిస్తూ దళితుల పక్షాన నిలబడి వారికి అన్ని విధాల సహాయ సహకారాలు అందించిన వ్యక్తి కాన్స్టెంట్ అన్నారు. చిత్రపటానికి దళిత ప్రజా సంఘాలు మైనార్టీ సంఘాలు మహిళా సంఘాలు బీసీ సంఘాలు ఘనంగా నివాళులర్పించారు. చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనారిటీ నాయకులు అన్వర్ భాష ,విద్యావేత్త తలారి రత్నం, దళిత నాయకులు ముల్లపాటి పిచ్చయ్య, బద్వేల్ గురుమూర్తి, ఎన్జీవో ఆనందరావు, సైమన్ మహిళా సంఘాల నాయకులు చెవురమ్మ సుబ్బమ్మ తదితరులు పాల్గొన్నారు.

షర్మిలమ్మను అత్యధిక మెజారిటీతో గెలిపించాలి

విశాలాంధ్ర- పోరుమామిళ్ల రూరల్ : వైయస్ రాజశేఖర్ రెడ్డి, వైయస్ వివేకా నందరెడ్డి ఆత్మ శాంతి కలగాలి అంటే హస్తం గుర్తుకు ఓటు వేసి కడప ఎంపీ అభ్యర్థి షర్మిలమ్మను, బద్వేల్ నియోజకవర్గం అభ్యర్థి విజయ జ్యోతిని గెలిపించాలని డాక్టర్ సునీత పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని బూరగమాని పల్లె నుండి గానుగపెంట వరకు విజయ జ్యోతి ఆధ్వర్యంలో ప్రచార ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షులు అన్వర్, సిపిఎం మండల కార్యదర్శి భైరవ ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, సిపిఎం సిపిఐ కార్యకర్తలు పాల్గొన్నారు.

జగన్ నిరంకుశ పాలనకు ఇవే చివరి ఘడియలు

పదిరోజుల్లో వైసీపీ భూస్థాపితం- చంద్రబాబుతోనే భవిష్యత్‌కు గ్యారెంటీ

టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తూగుట్ల మధు

విశాలాంధ్ర-పులివెందుల: జగన్ నిరంకుశ పాలనకు ఇవే చివరి ఘడియలని, పది రోజుల్లో వైసీపీ భూస్థాపితం కావడం తథ్యమని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పులివెందుల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, తూగుట్ల మధుసూదన్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014లో చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక పులివెందుల ప్రాంత ప్రజలకు సాగు, తాగునీరు అందించిన ఘనత టీడీపీకే దక్కుతుందన్నారు. రైతన్నలకు 90శాతం రాయితీ తో డ్రిప్పు పరికరాలు అందించారన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి అబద్దాల మాటలకు లొంగి ప్రజలు ఆయనకు పట్టం కట్టారు. కానీ జగన్మోహన్ రెడ్డి పులివెందుల ప్రాంత ప్రజలను కూడా అందరితో పాటే మోసగించారన్నారు. ఇంటి పన్ను చెత్త పన్ను కూడా పులివెందుల ప్రాంత ప్రజల పైన భారంమోపారన్నారు. ఎన్నికలకు ముందు తాను ఎటువంటి చార్జీలు పెంచనని వాగ్దానం చేసి అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలను విస్మరించారని విమర్శించారు. ఉచితంగా దొరుకుతున్న ఇసుకను రూ.3వేల రూ.4వేల వరకు ప్రజలకు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చారన్నారు. పెట్రోల్ డీజిల్ పక్క రాష్ట్రంలో పది రూపాయల తక్కువతో దొరుకుతుంటే ఇక్కడ మాత్రం పది రూపాయలు ఎక్కువ పెట్టి అమ్ముతున్న జగన్‌కు ఓట్లు వేస్తారా అని ప్రశ్నించారు. ఉచితంగా ఉన్న కరెంటును కూడా వ్యవసాయ విద్యుత్ మీటర్లు అమలు చేయడం అంటే రైతుల నోట్లో మట్టి కొట్టడమేనన్నారు. అలాగే ఈ మధ్యన ల్యాండ్ యాక్ట్ ఒకటి తీసుకొచ్చి రైతుల అనుమతి లేకుండా ఇష్ట ప్రకారంగా వారి ఆస్తులను వారికి దక్కకుండా కుటిల ప్ర యత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రభు త్వ ఉద్యోగస్తులు కూడా అవకాశం వారికి వచ్చిందని. ఒక్కసారి ఆలోచించి తెలుగుదేశం పార్టీకి ఓట్లు వేసి సహకరించాలన్నారు. పులివెందుల ప్రాంత ప్రజలు కూడా విజ్ఞతతో ఆలోచించి ఎమ్మెల్యే టీడీపీ అభ్యర్థిగా పోటీచేస్తున్న బీటెక్ రవిని గెలిపించాలని కోరారు. ఒక కుటుంబాన్ని గుడ్డిగా అభిమానించి ఓట్లు వేసి ఎన్ను కుంటూ వస్తున్నామని.. ఎవరు ఓట్లు వేసి గెలిపించారు వారినే నట్టేట ముంచారన్నారు. మీ భవిష్యత్తుకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని మీరు సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని ఆయన విజ్ఞప్తిచేశారు. తనకు ప్రధాన కార్యదర్శిగా పదవి వచ్చేందుకు సహకరించిన మాజీ సీఎం చంద్రబాబు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు, టీడీపీ అభ్యర్థులు బిటెక్ రవి, భూపేష్‌రెడ్డి, ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డిలకు అభినందనలు తెలిపారు.

సంపద సృష్టించడం చంద్రబాబుకే సాధ్యం

విశాలాంధ్ర-లింగాల: సంపద సృష్టించడం మాజీ సీఎం చంద్రబాబుతోనే సాధ్యమని పులివెందుల అసెంబ్లీ ఎన్డీయే కూటమి టీడీపీ అభ్యర్థి బిటెక్ రవి అన్నారు. ఎన్నికల నేపథ్యంలో ఆయన శుక్రవారం మండలంలోని కోమన్నూతల, అంబకపల్లె, మురారి చింతల గ్రామాలల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాలతో ఆచరణకు సాధ్యంగాని హామీలను ఇస్తున్నారని ముఖ్యమంత్రి జగన్ ప్రచారం చేయడం దుర్మార్గమన్నారు. ఈ ఐదేళ్ల పాలనలో జగన్ సంపద సృష్టించడం చేతగాక కేవలం బటన్‌లు నొక్కుతూ కాలం వెలిబుచ్చారన్నారు. కానీ చంద్రబాబుకు సంపద సృష్టించడం తెలుసని, ఆ సంపద ప్రజలకు ఏ విధంగా అందించాలో కూడా తెలుసు అన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ ఘన విజయం సాధించి అధికారంలోకి వచ్చిన ఐదు నెలలకే అమలు చేయడం గ్యారెంటీ అన్నారు. కార్యక్రమంలో కోమన్నూతల గ్రామంలో సుమారు 30 కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలో చేరారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు దేవిరెడ్డి సంజీవరెడ్డి, మండల కన్వీనరు విశ్వనాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైసిపిని నమ్ముకుంటే బోడి గుండు మిగిలింది

చెన్నూరు గడ్డ తెలుగుదేశం అడ్డా: యువ నాయకులు గొర్ల పుల్లయ్య గారి శివారెడ్డి

విశాలాంధ్ర-చెన్నూరు : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని నమ్ముకున్నందుకు నాకు బోడిగుండే మిగిలిందని, గతంలో తమ బంధువులంతా తెలుగుదేశం పార్టీలో ఉన్నారని అయితే కొందరి మాటలు నమ్మి వైయస్సార్ పార్టీలో చేరితే గుండు కొట్టి పంపించారని తెలుగుదేశం యువ నాయకులు గొర్ల పుల్లయ్య గారి శివారెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన తన అనుచర గణంతో చెన్నూరు కొత్త రోడ్డు పై నుండి, పాత రోడ్డు మీదుగా ఎల్లమ్మ కాలనీ వద్దకు భారీ స్కూటర్ ర్యాలీ నిర్వహించారు. ఈ స్కూటర్ ర్యాలీలో కమలాపురం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి మాట్లాడుతూ చెన్నూరు మండలం తన సొంత మండల మనీ ఇక్కడ అందరితో కూడా తమకు బంధుత్వం ఉందని తాను ఇక్కడే జన్మించానని ఇక్కడ అందరితో బంధుత్వంతో పాటు, స్నేహ బంధం కూడా ఉందని ఆయన తెలిపారు. వైయస్ జగన్మోహన్ మాట తప్పను మడమ తిప్పను అంటూనే మాట తప్పడం మడమ తిప్పడం అలవాటు చేసుకున్నారన్నారు. కరెంటు చార్జీలు, నిత్యవసర ధరలు ఆకాశాన్ని అంటుతుంటే, తానేదో ప్రజలకు మంచి చేసినట్లు చెబుతున్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడే మైనార్టీలకు దుల్హన్, రంజాన్ తోఫా, హజ్ హౌస్ వంటి ఎన్నో ప్రయోజనాలు చేకూర్చడం జరిగిందని, నేడు మైనార్టీలను పక్కదారి పట్టించేందుకు వైసిపి ప్రభుత్వం, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పదరాని పాట్లు పడుతున్నారన్నారు. ఇప్పటికే తెలుగుదేశం మేనిఫెస్టో సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలలో దూసుకుపోతున్నదని రాబోయేది తెలుగుదేశం ప్రభుత్వమని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

గోర్ల పుల్లయ్య గారి శివారెడ్డి, ప్రవీణ్, రియాజ్ వారి అనుచరులు, ముస్లిం మహిళలు సుమారు 100కు పైగా కుటుంబాలు, కమలాపురం నియోజకవర్గం టిడిపి అభ్యర్థి చైతన్య రెడ్డి గారి నాయకత్వానికి ఆకర్షితులై వారి సమక్షంలో తెలుగుదేశం పార్టీలోకి చేరారు. కార్యక్రమానికి ముందు చెన్నూరు మండల యువకులు భారీ సంఖ్యలో బైక్ ర్యాలీతో క్రిష్ణ చైతన్య రెడ్డికి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కల్లూరు విజయభాస్కర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఐ శివారెడ్డి, రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి గుమ్మల్ల మల్లికార్జున్‌రెడ్డి, సీనియర్ మైనార్టీ నాయకులు షబ్బీర్, సీనియర్ నాయకులు రాణా ప్రతాప్ రెడ్డి, కాపు నాయకులు ఆకుల ప్రసాద్ బాబు, మస్నూరు అక్బర్, రామచంద్ర రెడ్డి, కల్లూరు ఓబుల్ రెడ్డి, ప్రవీణ్ కుమార్ రెడ్డి, మణికంఠ, వేల్పుల సుబ్రహ్మణ్యం కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

వైయస్ కుటుంబ పాలనకు చరమగీతం

ఎన్డీఏ కూటమి అభ్యర్థి బీటెక్ రవి

విశాలాంధ్ర-పులివెందుల: నాలుగు దశాబ్దాల వైయస్ కుటుంబ పాలనకు చరమగీతం పాడేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని పులివెందుల అసెంబ్లీ ఎన్డీఏ కూటమి అభ్యర్థి బీటెక్ రవి జోస్యం చెప్పారు. ఎన్నికల నేపథ్యంలో పులివెం దుల నియోజకవర్గం లింగాల మండలంలోని అంబకపల్లె, మురారి చింతల గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు. ఈ ప్రచారం లో అయన సతీమణి లతారెడ్డి, కుమారుడు రామ్ రెడ్డి, సోదరులు మారెడ్డి జయ భరత్ రెడ్డి, మారెడ్డి జోగిరెడ్డి టీడీపీ సీనియర్ నేత అజ్జుగుట్టు రఘునాథరెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బీటెక్ రవి మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో పులివెందుల నియోజకవర్గంలో ఎటువంటి అవాం ఛనీయ ఘటనలు జరగకుండా పులివెందుల ప్రజలు స్వేచ్ఛ గా ఓటు వేసుకునే వెసులుబాటు సౌకర్యం ఉందన్నా రు..పులివెందుల ప్రజలు మార్పును కోరుకొం టున్నారని తెలిపారు. పులివెందుల నియోజక వర్గంలో ఏ ఊరు వెళ్ళిన ప్రజల నుంచి అపూర్వ స్పందన లభిస్తుంది అంటేనే అర్థం చేసుకోవచ్చున్నారు. పులివెం దుల ప్రజలు మార్పును కోరు కొంటున్నారు అని స్పష్టంగా కనిపిస్తుందని వెల్లడించారు. ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో పులివెందుల నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ విజయం సాధిస్తుంది అని ధీమా వ్యక్తంచేశారు. కార్యక్రమంలో ఆయా టీడీపీ మండల ఇంచార్జిలు,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అతి తక్కువ వడ్డీతో గృహ రుణాలు

రెప్కో ఫైనాన్స్ రీజనల్ హెడ్ సుధీర్

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: రెప్కో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ ఆధ్వర్యంలో అతి తక్కువ వడ్డీతో గృహ రుణాలను అందించడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకొని సొంత ఇంటి కలను నెరవేర్చుకోవాలని రెప్కో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ రీజనల్ హెడ్ సుధీర్ పేర్కొన్నారు. ప్రొద్దుటూరులోని గాంధీ రోడ్డులో రెప్కో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ నూతన కార్యాలయాన్ని చీఫ్ బిజినెస్ మేనేజర్ రాజా జ్యోతి ప్రజ్వలన గావించి ప్రారంభించారు. అనంతరం పత్రికల వారితో మాట్లాడుతూ 2000 సంవత్సరంలో రెప్కో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ సంస్థ ప్రారంభించడం జరిగిందన్నారు. 25సంవత్సరాల అనివర్సరీ సందర్భంగా 213 బ్రాంచ్‌ను ప్రొద్దుటూరులో ప్రారంభిస్తున్నామన్నారు. గృహ నిర్మాణాలు చేపట్టి యజమానుల వారి ఆర్థిక, వ్యాపారాల లావాదేవీలను దృష్టిలో ఉంచుకొని రూ.5లక్షల నుండి రూ.10కోట్ల వరకు రుణ సౌకర్యం కల్పిస్తామని తెలిపారు. ఇన్‌కంట్యాక్స్ మరియు ఐటీ రిటన్స్ లేని వారికి సైతం ఇంటి నిర్మాణానికి రుణాలను అందజేసామని తెలిపారు. 18సంవత్సరాలు పైబడి 60సంవత్సరాల వారికి ఇంటి నిర్మాణానికి దాదాపు రూ.20లక్షల రూపాయలు రుణ సౌకర్యం కల్పిస్తామని, రిటైర్డ్ అయిన ఉద్యోగులకు రుణ సౌకర్యం అందజేస్తాం అని అన్నారు. భారతదేశంలోని 19రాష్ట్రాలలో రెప్కో హోమ్ ఫైనాన్స్ ద్వారా రుణ సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. గృహ నిర్మాణాలు మరియు కొనుగోలు, అపార్ట్‌మెంట్ కొనుగోలు, ఖాళీ స్థలం కొనుగోలు, కమర్షియల్ భవన నిర్మాణము మరియు కొనుగోలు, ఇంటి రిపేర్లు, మార్టిగేజ్ లోన్స్ మరియు పెన్షనర్స్, హోమ్‌లోన్ సౌకర్యాన్ని కల్పిస్తున్నామన్నారు. ఈ అవకాశాన్ని ప్రొద్దుటూరు పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో బ్రాంచ్ మేనేజర్ గంగాధర్ రెడ్డి పాల్గొన్నారు.

సుగవాసికి యువత సంపూర్ణ మద్దతు

విశాలాంధ్ర -రాజంపేట: అన్నమయ్య జిల్లా రాజంపేట కుటమి అభ్యర్థి సుగవాసి బాలసుబ్రహ్మణ్యం ను తెలుగుదేశం కార్యాలయం ఎబి గార్డెన్స్ లో పిడికిటి సంతోష్ చౌదరి, విజయ కుమార్ చౌదరి గార్ల ఆధ్వర్యంలో తెలుగుదేశం, జనసేన, బీజేపీ కుటమి పట్టణ యువత సంపూర్ణ మద్దతు తెలిపారు. సంతోష్ మాట్లాడుతూ కుటమి అభ్యర్థి సుగవాసి అత్యధిక మెజారిటీ తో విజయం సాధించడం తాధ్యమన్నారు సుగవాసి విజయానికి నియోజక వర్గంలోని ఓట ర్లు, నాయకులు, కార్య కర్తలు, అభిమా నులు అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు.

తండ్రి గెలుపునకు తనయుడు ఇంటింటి ప్రచారం

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండల పరిధిలోని నర్సన్నపల్లె, బీసీ కాలనీ, వీరనారాయణపురం, విరాట్ నగర్‌లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శెట్టిపల్లె రఘురామిరెడ్డిని గెలిపించాలని తయన తనయుడు శెట్టిపల్లె అశోక్‌కుమార్ రెడ్డి(బాబ్జి), జడ్పీటీసీ రామగోవిందారెడ్డి, ఎంపీపీ వీరనారాయణ రెడ్డి, వైకాపా మండల అధ్యక్షుడు మేకల రత్నకుమార్ యాదవ్, వైకాపా నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా శెట్టిపల్లె అశోక్‌కుమార్ రెడ్డి(బాబ్జి) మాట్లాడుతూ వైకాపాకు ఓట్లు వేసి గెలిపిస్తే సంక్షేమ పథకాలు ఇంటి దగ్గరకే వస్తాయని మేలు జరిగిన ప్రభుత్వం ఏదో ప్రజలు ఆలోచించాలని వాలంటీర్ల ద్వారా ప్రతి కుటుంబానికి సంక్షేమం అందిస్తామని తెలిపారు. మైదుకూరు ఎమ్మెల్యేగా తన తండ్రి శెట్టిపల్లె రఘురామిరెడ్డిని, కడప ఎంపీగా అవినాష్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విశ్వబ్రాహ్మణుల కార్పొరేషన్ డైరెక్టర్ గొడ్డవీటి సుబ్రమణ్యం, రాష్ట్ర రెడ్ల సంఘం కార్పొరేషన్ డైరెక్టర్ పోచంరెడ్డి సుదర్శన్ రెడ్డి, వైకాపా సీనియర్ నాయకులు కొండా వెంకట్రామిరెడ్డి, రామగురివిరెడ్డి, మన్యం శంకర్‌రెడ్డి, ఉమాపతి భాస్కర్‌రెడ్డి, పసుపులేటి రామయ్య, జోగయ్య, సుబ్బరాజా, సిద్ధారెడ్డి, అంకిరెడ్డిపల్లె బ్రదర్స్ రమణా రెడ్డి, లక్ష్మి నరసయ్య, భాస్కర్, నాగయ్య యాదవ్ పాల్గొన్నారు.